CIRCULATED IN HYDERABAD, SIDDIPET, SANGAREDDY, KARIMNAGAR, WARANGAL, KAMMAM, NIZAMABAD, MAHABOOBNAGAR, KURNOOL, VIJAYAWADA, GUNTUR, RAJAHMUNDRY, VIZAG.



2వ పేజీలో...

కింగ్ చార్లెస్ త్వరగా కోలుకోవాలి

ప్రధాని మోదీ

డిల్లీ: బ్రిటన్ రాజు చార్లెస్-3 క్యాన్సర్ బారిన పడిన విషయం తెలిసిందే. ఈ విషయాన్ని బకింగ్‌హాం ప్యాలెస్ వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం ఆయన చికిత్స తీసుకుంటున్నట్లు పేర్కొన్నాయి. ఈ నేపథ్యంలో చార్లెస్-3 ఆరోగ్యంపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తాజాగా స్పందించారు.

2వ పేజీలో...

టీఎస్ ఈఏపీసెట్ షెడ్యూలు విడుదల

- ఫిబ్రవరి 21న ఈఏపీసెట్ నోటిఫికేషన్
- 26 నుంచి ఏప్రిల్ 6 వరకు దరఖాస్తులు స్వీకరణ
- మే 9 నుంచి 12 వరకు పరీక్షలు

హైదరాబాద్ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 06: తెలంగాణలో ఇంజినీరింగ్, ఫార్మా, అగ్రికల్చర్ కోర్సుల్లో 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి నిర్వహించనున్న 'టీఎస్ ఈఏపీసెట్ షెడ్యూలు విడుదలైంది. ప్రకటించిన షెడ్యూలు ప్రకారం ఫిబ్రవరి 21న ఈఏపీసెట్ నోటిఫికేషన్ వెలువడనుంది. ఫిబ్రవరి 26 నుంచి ఏప్రిల్ 6 వరకు విద్యార్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నారు. మే 9 నుంచి 12 వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. మే 9 నుంచి 11 వరకు ఎంసెట్ ఇంజినీరింగ్ కోర్సులకు ఎంట్రెన్స్ ఎగ్జామ్ నిర్వహించనున్నారు. అలాగే మే 12న అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ ప్రవేశ పరీక్ష జరగనుంది. ఉన్నత విద్యామండలి ఇటీవలే ఎంసెట్ పేరును ఈఏపీసెట్‌గా మార్చిన సంగతి తెలిసిందే. జేఎన్టీయూ హైదరాబాద్ పరీక్షలు నిర్వహించనుంది. ఇతర ఉమ్మడి ప్రవేశ పరీక్షల షెడ్యూలు ఇలా..ఉన్నాయి.

పాలమూరులో బీఆర్ఎస్‌కు

మరో షాక్..

కాంగ్రెస్‌లో చేరిన ప్రముఖ పారిశ్రామికవేత్త జీవన్ రెడ్డి

మహబూబ్ నగర్ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 06: ప్రముఖ పారిశ్రామికవేత్త, మహబూబ్ నగర్ సిట్టింగ్ ఎంపీ మన్నే శ్రీనివాసరెడ్డి సోదరుని కుమారుడు మన్నే జీవన్ రెడ్డి మంగళవారం ఉదయం కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత కేసీ వేణుగోపాల్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఇప్పటివరకు బీఆర్ఎస్‌లో ఉన్న జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరడం ఉమ్మడి పాలమూరు జిల్లాలో చర్చనీయాంశం అయ్యింది. ఈ కార్యక్రమంలో ఢిల్లీలో రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ మల్లురవి, ఏఐసీసీ ప్రత్యేక ఆహ్వానితులు వంశీ చంద్ రెడ్డి, ఎమ్మెల్యేలు ఎన్నం శ్రీనివాసరెడ్డి, జి మధుసూదన్ రెడ్డి, అనిరుద్ రెడ్డి, మాజీ మంత్రి చిన్నారెడ్డి, జిల్లా కాంగ్రెస్ నేతలు ఎన్‌పీ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని రాష్ట్రాల అభిప్రాయాలు తెలుసుకోనున్న సుప్రీం

న్యూఢిల్లీ, : ఎస్సీ వర్గీకరణపై సుప్రీం రాజ్యాంగ ధర్మాసనం విచారణ ప్రారంభమైంది. సీజేఐ డీవై చంద్రచూడ్ నేతృత్వంలో ఎస్సీ వర్గీకరణపై రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటైంది. ఏడుగురు సభ్యులతో ధర్మాసనం ఏర్పాటయ్యింది. రాజ్యాంగ ధర్మాసనం మంగళవారం విచారణ ఆరంభించింది. ఎస్సీ వర్గీకరణపై పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వ అభిప్రాయాలను రాష్ట్ర అడ్వేకేట్ జనరల్ ప్రస్తుతం వివరించారు.

2వ పేజీలో...

ఎస్సీ వర్గీకరణపై రాజ్యాంగ ధర్మాసనం

విచారణ

న్యూఢిల్లీ, : పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ బీఆర్ఎస్ పార్టీకి మరో బిగ్ షాక్ తగిలింది. వరుసగా నేతలు బాఆర్ఎస్ వీడి కాంగ్రెస్‌లో చేరుతున్నారు. తాజాగా పెద్దపల్లి ఎంపీ వెంకటేష్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. సీఎం, వీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి, కేసీ వేణుగోపాల్, కాంగ్రెస్ ముఖ్య నేతల సమక్షంలో వెంకటేష్ కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. అంత కుముందు ఢిల్లీలో రేవంత్ రెడ్డితో కలిసి కారులో కేసీ వేణుగోపాల్ నివా సానికి వెళ్లారు. అక్కడ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, కాంగ్రెస్ నేతలు మల్లు రవి, హస్తం పార్టీ ముఖ్య నేతలు ఉన్నారు. అందరి సమక్షంలో ఎంపీ వెంకటేష్ కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.

2వ పేజీలో...

బిఆర్ఎస్‌కు

మరో బిగ్ షాక్

కాంగ్రెస్‌లో చేరిన పెద్దపల్లి ఎంపి పెద్దల సమక్షంలో కండువా కప్పుకున్న వెంకటేశ్ సీఎం రేవంత్, మల్లు భట్టి తదితరుల హాజరు

సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఫిషిన్ ఇండియా కంపెనీ ప్రతినిధులు జాయ్ ఫోక్, మనీష్ కుమార్, అల్తాఫ్ అలీ ఖాన్, వందన కుమార్ తదితరులు.

పంజాగుట్ట ప్రమాదం కేసు

మాజీ ఎమ్మెల్యే షకీల్‌పై లుక్ ఔట్ నోటీసులు

హైదరాబాద్ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 06: పంజాగుట్ట ప్రమాద కేసులో మరో కొత్త ట్విస్ట్ నెలకొంది. ఈ కేసుకు సంబంధించి బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్‌పై లుక్ అవుట్ నోటీస్ జారీ అయ్యింది. యాక్సిడెంట్ కేసులో తన కుమారుడిని తప్పించడానికి షకీల్ సహకరించిన విషయం తెలిసిందే. ఈ కేసుకు సంబంధించి మంగళవారం డీసీపీ విజయ్‌కుమార్ (ఆఅఖ ÷ఎతితీజీబీపజీస) మీడియాతో మాట్లాడుతూ.. ఈ కేసులో రాహిల్‌తో పాటు షకీల్ కూడా దుబాయ్‌కు పారిపోయినట్లు తెలిపారు.

రెండోరోజు వాడివేడిగా మొదలైన

ఎపి అసెంబ్లీ

2వ పేజీలో...

- ధరలపై టిడిపి వాయిదా తీర్మానం
- చర్చకు పట్టుబట్టిన తెలుగుదేశం
- తిరస్కరించిన స్పీకర్ తమ్మినేని
- పోడియం వద్ద ఆందోళనకు దిగిన సభ్యులు
- ఒకరోజు సస్పెండ్ చేసిన స్పీకర్

అమరావతి యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 06: ఏపీ అసెంబ్లీ నుంచి టీడీపీ సభ్యులను స్పీకర్ తమ్మినేని సీతారాం సస్పెండ్ చేశారు. ఒక రోజు పాటు టీడీపీ సభ్యులను సస్పెండ్ చేశారు. తాము ఇచ్చిన వాయిదా తీర్మానంపై చర్చించాలని పట్టుబట్టారు టీడీపీ ఎమ్మెల్యేలు. ధరల పెరుగుదలపై చర్చించాలని సభలో టీడీపీ గట్టిగా డిమాండ్ చేసింది. పేపర్లు చింపి విజిల్స్ వేస్తూ టీడీపీ సభ్యుల ఆందోళన చేశారు. స్పీకర్ పోడియంను చుట్టుముట్టిన సభా కార్యక్రమాలకు ఆటంకం కల్గించారు. రెండో రోజు సభ ప్రారంభమైనప్పటి నుంచి వాడివేడిగా టీడీపీ సభ్యులు ఆందోళన చేస్తూనే ఉన్నారు. సభాపతి పలు మార్లు వారిని సముదాయించే ప్రయత్నం చేస్తున్నా పట్టించుకోలేదు. ఈ గందరగోళం మధ్య వాయిదా తీర్మానాలను స్పీకర్ తిరస్కరించారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానపై చర్చను ప్రారంభించాలని ఆదేశించారు. వాయిదా తీర్మానాలు తిరస్కరించడాన్ని టీడీపీ సభ్యులు తప్పపట్టారు.

కల్వకుంట్ల కుటుంబంమే బాగుపడ్డది.

- ఈ పదేళ్ల కాలంలో నువ్వు నీ బావ తప్ప ఎవ్వరైనా మాట్లనిచ్చారా.

సిద్దిపేట యదార్థవాది ప్రతినిధి: ఈ పదేళ్ల కాలంలో కల్వకుంట్ల కుటుంబం మాత్రమే బాగుపడిందని కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆరోపించారు. మంగళవారం సిద్దిపేట లో కాంగ్రెస్ క్యాంప్ కార్యాలయం కు శంఖు స్థాపన చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కాంగ్రెస్ కార్యకర్తలును నా గుండెలో పెట్టుకొని కాపాడుకుంటానని అన్నారు.

6వ పేజీలో...

కేంద్రంలో వచ్చేది బిజెపి ప్రభుత్వమే

మాజీమంత్రి ఈటెల రాజేందర్ వ్యాఖ్య

వరంగల్ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 06: కేంద్రంలో మళ్లీ బీజేపీ ప్రభుత్వమే వస్తుందని మాజీమంత్రి ఈటల రాజేందర్ కీలక వ్యాఖ్యలు చేశారు. మంగళవారం నాడు నర్సంపేటలో ఈటల రాజేందర్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఏప్రిల్‌లో జరగబోయే పార్లమెంట్ ఎన్నికలకు బీజేపీ సర్వసన్నద్ధమవుతుందని తెలిపారు. తెలంగాణ ప్రజలందరూ ఈసారి కూడా కేంద్రంలో బీజేపీ ప్రభుత్వానికే పట్టం కట్టబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. దేశ రాజకీయాల్లో సంకీర్ణ ప్రభుత్వాల ఏర్పాట్లు లేకుండా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేశారన్నారు. ప్రపంచంలో భారతదేశానికి అత్యంత గుర్తింపు తెచ్చిన ఘనత మోదీదేనని చెప్పారు. రాష్ట్రంలో దళిత బంధు, బీసీ బంధుతో ప్రజలను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మోసం చేశారని ఇప్పుడు ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు.

కృష్ణా ప్రాజెక్టుల కోసం మరో

ఉద్యమం

8వ పేజీలో...

హైదరాబాద్ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 06: తెలంగాణ ప్రయోజనాలు కాపాడుకునేలా కృష్ణా ప్రాజెక్టుల కోసం పోరాటం చేసేందుకు బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కే చంద్రశేఖర్ రావు సిద్ధమయ్యారు. తెలంగాణ రైతాంగ ప్రయోజనాలకు నష్టం వాటిల్లేలా.. కృష్ణా ప్రాజెక్టులను కేఆర్ఎంబికి అప్పగిస్తూ..

- నల్లగొండ నుంచే మలి పోరాటం
- కేంద్రం చేతికి జుట్లు ఇచ్చిన కాంగ్రెస్
- మా నీళ్లు మాకే అని పోరాడిన చరిత్ర మనది
- 13న నల్లగొండలో భారీ బహిరంగ సభ
- గతంలో మేము కేంద్రం ఒత్తిడికి తలొగ్గలే
- పోరాటాలు మాకు కొత్త కాదని హెచ్చరిక
- కృష్ణాపరివాహక ప్రాంతాల ప్రతినిధులతో కెసిఆర్ సమావేశం

మొదటిపేజీ తరువాయి...

ఆయనకు వేణుగోపాల్ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మరికొంతమంది వెంకటేష్ అనుచరులు కూడా కాంగ్రెస్‌లో చేరారు. ఈ తరుణంలో వెంకటేష్ నేత కాంగ్రెస్ పార్టీలో చేరడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రస్తుతం వెంకటేష్ పెద్దపల్లి ఎంపీగా ఉన్నారు. ఆయనతో పాటు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బీఆర్ఎస్ నేత మన్నె జీవన్ రెడ్డితోపాటు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పాటలో నిలవబోతున్నారన్నది బీఆర్ఎస్ వర్గాల్లో చర్చ మొదలైంది. అసెంబ్లీ ఎన్నికల్లో పెద్దపల్లి పార్లమెంట్ స్థానం పరిధిలోని ఏడు స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే విజయం సాధించారు. పెద్దపల్లి ఎంపీగా విజయం సాధించిన తర్వాత పార్టీ నాయకత్వానికి వెంకటేష్‌కు కొంత గ్యాప్ ఏర్పడినట్టుగా సమాచారం. ఈ తరుణంలో వచ్చే ఎన్నికల్లో పెద్దపల్లి ఎంపీ వెంకటేష్ స్థానంలో మరొకరిని బరిలోకి దింపే ఆలోచన అధిష్టానం చేస్తున్న తరుణంలో వెంకటేష్ కాంగ్రెస్‌లో చేరారు.

రెండోరోజు వాడివేడిగా మొదలైన ఎపి అసెంబ్లీ

మొదటిపేజీ తరువాయి...

నిత్యవసరాల ధరలు పెరిగిపోయి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అందుకే ధరల అంశాన్ని ప్రాధాన్య క్రమంలో తీసుకోవాలని పట్టుపట్టారు. ఈ డిమాండ్‌తోనే అసెంబ్లీ స్పీకర్ పోడియాన్ని చుట్టుముట్టారు. అక్కడే ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ విజిల్స్ వేశారు. సభలో టీడీపీ సభ్యుల ప్రవర్తించిన తీరును వైసీపీ సభ్యులు తప్పుపట్టారు. రెడ్‌లైన్ దాటిన వారిపై వేటు వేయాలని డిమాండ్ చేశారు. అనుచిత ప్రవర్తన సరికాదని హెచ్చరించారు. వారి ప్రవర్తన ప్రజలు చూస్తున్నారని వారిని కచ్చితంగా వచ్చే ఎన్నికల్లో ఇంటికి పంపిస్తారని అభిప్రాయపడ్డారు. గవర్నర్‌కు ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మాట్లాడిన ఎమ్మెల్యే సుధాకర్ బాబు... ప్రజాసమస్యలపై టీడీపీ సభ్యులకు చిత్తశుద్ధి లేదని ఆరోపించారు. అందుకే జరుగుతున్న అభివృద్ధిని ప్రస్తావిస్తుంటే తట్టుకోలేకపోతున్నారని విమర్శించారు. నిలువెత్తు అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటుపై చర్చించినా ఓర్పులేకపోతున్నారని అన్నారు. సంప్రదాయాలు పాటించడంలేదని... స్పీకర్ పోడియం వద్దకు వెళ్లడమే తప్పనుకుంటే.. ఆయనపై పేపర్లు చించి వేయడం ఏంటని ప్రశ్నించారు. మధ్యలో అంబటి రాంబాబు కూడా లేచి టీడీపీ సభ్యుల తీరుపై అగ్రహం వ్యక్తం చేశారు. తమను రెచ్చగొట్టొద్దని సూచించారు. స్వచ్ఛందంగా వాకౌట్ చేసి వెళ్లిపోవడమా... స్పీకర్‌తో వేటు వేయించుకొని వెళ్లడమా.. మార్షల్స్‌తో నెట్టించుకోవడమా అనే అప్షన్లు ఉన్నాయని తెలిపారు. వాళ్లుకు నచ్చిన అప్షన్‌ను ఎంచుకోవాలని సూచించారు. మొదటి రోజు నుంచి ఇదే తీరున టీడీపీ సభ్యులు ప్రవర్తిస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదన్నారు. ప్రస్తుతం ఈ విడతలో ఆఖరి అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయి. ఈ సమావేశాల్లోనే ప్రభుత్వం తాత్కాలిక బడ్జెట్ ప్రవేశ పెట్టనుంది. బుధవారం ఉదయం సభ ముందుకు బడ్జెట్ తీసుకురానున్నారు ఆర్థిక మంత్రి బుగ్గనరాజేంద్రనాథ్ రెడ్డి. ఈ సమావేశాల్లో మొదటి రోజు ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగించారు. ఐదేళ్లలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని అగ్ర పథాన నిలిపేందుకు నిర్విరామంగా కృషి చేస్తోందని తెలిపారు. మొదటి రోజు కూడా టీడీపీ సభ్యులు సభను వాకౌట్ చేశారు. గవర్నర్‌తో ప్రభుత్వం అబద్ధాలు చెప్పించిందని ఆరోపిస్తూ సభ నుంచి బయటకు వచ్చేశారు. ప్రభుత్వ తీరుకు నిరసనగా నినాదాలు చేశారు. ప్రజలకు మేలు చేయాల్సిన సర్కారు ఇలా కీడు చేస్తూ సభలో కీర్తించుకుంటోందని మండిపడ్డారు. ఈ క్రమంలో ఏపీ అసెంబ్లీలో ఆందోళన చేస్తున్న టీడీపీ సభ్యులను ఒకరోజు పాటు సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు. మంగళవారం ఉదయం అసెంబ్లీ సమావేశాలు మొదలైనప్పటి నుంచి టీడీపీ సభ్యులు తమ నిరసనలతో హోరెత్తించారు. నిత్యావసర వస్తువుల ధరలపై ఇచ్చిన వాయిదా తీర్మానంపై చర్చకు టీడీపీ సభ్యులు పట్టుబట్టగా అందుకు స్పీకర్ తిరస్కరించారు. దీంతో టీడీపీ సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు దూసుకెళ్లి నినాదాలు చేశారు. సభలో ఏం జరుగుతోంది తెలియని పరిస్థితి ఏర్పడింది. వెంటనే స్పీకర్ టీ బ్రేక్ ఇచ్చారు. టీ బ్రేక్ అనంతరం సభ పున:ప్రారంభమవగా..మళ్ళీ వాయిదా తీర్మానంపై చర్చకు టీడీపీ ఎమ్మెల్యేలు పట్టుబట్టారు. సైకో పోవాలి... సైకిల్ రావాలి అంటూ నినాదాలు చేశారు. మళ్ళీ పోడియంపైకి వెళ్లి టీడీపీ సభ్యులు నినాదాలు చేశారు. వైసీపీ ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి మాట్లాడుతుండగా టీడీపీ సభ్యులు నినాదాలు చేశారు. స్పీకర్ పైకి పేపర్లు చించి వేసి విసిరేశారు. అసెంబ్లీలో ఈలలు వేసి నిరసన వ్యక్తం చేశారు. దీంతో అసహనం వ్యక్తం చేసిన అబ్బయ్య చౌదరి.. 'ఈలలు.. బయటకు వెళ్లి వేయండి' అంటూ నినాదాలు చేశారు. టీడీపీ సభ్యుల ఆందోళన నేపథ్యంలో స్పీకర్ వారిని సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. సస్పెన్షన్ తీర్మానం చదువుతున్న స్పీకర్ పోడియం వద్దకు వచ్చి టీడీపీ ఎమ్మెల్యేలు నినాదాలు చేశారు. అయితే సస్పెండ్ చేసిన టీడీపీ ఎమ్మెల్యేలు బయటకు వెళ్లకపోవడంతో వెంటనే వెళ్ళాలని స్పీకర్ అదేశాలు జారీ చేశారు. మార్షల్స్ వచ్చి టీడీపీ ఎమ్మెల్యేలను బయటకు తీసుకెళ్లారు. ఈలలు వేసుకుంటూనే టీడీపీ ఎమ్మెల్యేలు బయటకు వెళ్లారు. ఎమ్మెల్యేలు బెందాళం అశోక్, నందమూరి బాలకృష్ణ, అచ్చెన్నాయుడు, భవానీ, బుచ్చయ్య చౌదరి, చినరాజప్ప, నిమ్మల రామానాయుడు, గొట్టిపాటి రవికుమార్, ఏలూరి సాంబశివరావు, వీరాంజనేయస్వామిలను సభ నుంచి సస్పెండ్ చేశారు.

పత్తి కొనుగోళ్ల కోసం రైతుల ఆందోళన

భద్రాద్రి కొత్తగూడెం యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 06: పత్తి పంటను కొనుగోలు చేయడం లేదని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన రైతులు జిన్నింగ్ మిల్లు వద్ద మంగళవారం రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేపట్టారు. వివరాలిలా ఉన్నాయి. లక్ష్మీపురం తోపాటు ఇతర గ్రామాలకు చెందిన పత్తి రైతులు తమ పత్తిని జిన్నింగ్ మిల్లు వద్ద విక్రయిం చేందుకు వెళ్లగా.. దిగుమతి చేసుకోకుండా క్వింటాకు 10 కిలోల చొప్పున తారం తీస్తున్నారని ఆవేదనకు గురై ఆందోళనకు దిగారు. పత్తిని ఎలాంటి తారం లేకుండా పత్తిని కొనుగోలు చేయాల్సిన సిబ్బంది తారం పేరుతో క్వింటాకు 10 కిలోలు తగ్గించి తమకు నష్టం కలిగించే ప్రయత్నం చేస్తున్నారని, తెచ్చిన పంటను కూడా కొనుగోలు చేయడం లేదని ఆరోపించారు. కాగా.. రైతులు జాతీయ రహదారిపై ఆందోళనకు దిగడంతో సుమారు కిలోమీటర్ మేర రోడ్డుకు ఇరువైపులా వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది.

రేవంత్ అసభ్యపదజాలంపై కవిత ఆగ్రహం

పోలీసులు కేసు నమోదు చేయాలని డిమాండ్

హైదరాబాద్ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 06: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు. 'ఎక్స్' వేదికగా సీఎం వైఖరిపై మండిపడ్డారు. బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్‌పై అసభ్య పదజాలం ప్రయోగించిన సీఎం రేవంత్ రెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఆయనపై పోలీసులు కేసు నమోదు చేయకపోతే న్యాయస్థానాలను ఆశ్రయి స్తామన్నారు. మాజీ ఎమ్మెల్యే, దళిత బిడ్డ బాల్క సుమన్‌పై కేసు నమోదు చేయడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అవలంబించిన విధానాలనే ప్రస్తుత ప్రభుత్వం అవలంబిస్తోందని విమర్శించారు. తెలంగాణలో ఢిల్లీ రిమోట్ కంట్రోల్ పాలన రాచరిక వ్యవస్థను తలపిస్తోందన్నారు. సూర్యునిపై ఉమ్మేస్తే అది తిరిగి మీ మీదే పడుతుందన్న విషయం రేవంత్ రెడ్డి మర్చిపోవద్దన్నారు. కాంగ్రెస్ పార్టీ మెడలు వంచి తెలంగాణను సాధించిన కేసీఆర్‌పై రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరమని కవిత వ్యాఖ్యానించారు.

టీఎస్ ఈఏపీసెట్ షెడ్యూలు విడుదల

మొదటిపేజీ తరువాయి...

టీఎస్ ఈసెట్ ప్రవేశ పరీక్షను మే 6న నిర్వహించనున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలో పరీక్ష జరగనుంది. బీఈడీ కోర్సులో ప్రవేశాలకు ఉద్దేశించిన టీఎస్ ఎడ్‌సెట్ ప్రవేశ పరీక్ష మే 23న జరగనుంది. నల్గొండలోని మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఈ పరీక్షను నిర్వహించనుంది. రాష్ట్రంలోని లా కాలేజీల్లో 3 సంవత్సరాలు, 5 సంవత్సరాల లా కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే 'టీఎస్ లా సెట్ 2024 పరీక్షను జూన్ 3న నిర్వహించనున్నారు. అదే విధంగా పీజీ లా కోర్సుల్లో ప్రవేశాల కోసం ఎల్ఎల్ఎం ఎంట్రెన్స్ టెస్టును కూడా అదేరోజు నిర్వహించనున్నారు. లాసెట్, పీజీ ఎల్‌సెట్‌లను ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహించనుంది. ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్దేశించిన 'టీఎస్ ఐసెట్' ప్రవేశ పరీక్షను జూన్ 4, 5 తేదీల్లో నిర్వహించనున్నారు. కాకతీయ యూనివర్సిటీ నిర్వహణలో ఈ కామన్ ఎంట్రెన్స్ టెస్టు జరగనుంది. ఎంటెక్, ఎంఫార్మసీ కోర్సుల్లో ప్రవేశం కోసం ఉద్దేశించిన టీఎస్ పీజీఈసెట్ పరీక్ష జూన్ 6 నుంచి 8 వరకు నిర్వహించనున్నారు. హైదరాబాద్ జేఎన్టీయూ పరీక్ష నిర్వహించనుంది. బీపీఎడ్, డీపీఎడ్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే 'టీఎస్ పీఈసెట్' పరీక్షను జూన్ 10 నుంచి 13 మధ్య నిర్వహించ నున్నారు. శాతవాహన యూనివర్సిటీ పరీక్ష నిర్వహణ బాధ్యతలు చేపట్టింది.

కింగ్ చార్లెస్ త్వరగా కోలుకోవాలి

మొదటిపేజీ తరువాయి...

ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. 'చార్లెస్-3 త్వరగా కోలుకోవాలి. సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని కోరుకుంటున్నాం' అని ట్వీట్ చేశారు. మరోవైపు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ సైతం కింగ్ చార్లెస్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కింగ్ చార్లెస్‌కు క్యాన్సర్ నిర్ధారణ అయినట్లు బ్రిటన్ రాజకుటుంబం సోషల్ మీడియా ద్వారా వెల్లడించింది. అయితే అది ప్రొస్టేట్ క్యాన్సర్ కాదని.. రాజుకు ఇటీవల పెరిగిన ప్రొస్టేట్‌కు చికిత్స సందర్భంగా వైద్య పరీక్షల్లో వ్యాధి బయటపడినట్లు తెలిపింది. అయితే అది ఏ రకమైన క్యాన్సరనేది అధికారికంగా వెల్లడించలేదు. ఆయన సోమవారం నుంచి చికిత్స తీసుకుంటున్నారని వెల్లడించింది. త్వరలోనే ఆయన సాధారణ విధుల్లోకి వస్తారని పేర్కొంది. 75 ఏండ్ల చార్లెస్-3 తన తల్లి క్వీన్ ఎలిజబెత్ మరణంతో 2022, సెప్టెంబర్ 8న రాజుగా బాధ్యతలు చేపట్టారు. 2023, మే 6న పట్టాభిషేకం చేశారు. కాగా, క్యాన్సర్ సమస్యపై అవగాహన పెంచడం కోసమే ఆయన తన చికిత్స గురించి బయటకు వెల్లడించారని కింగ్ చార్లెస్ ప్రతినిధి తెలియజేశారు. ప్రస్తుతం 'ఔట్‌డోర్ పేషంట్'గా చికిత్స పొందుతున్నారని వెల్లడించారు.

వెంకట్ రెడ్డి చెప్పిన మాటలనే ఎస్సీ చెప్పారని గుర్తుచేశారు. కోమటిరెడ్డి గురువు దివంగత సీఎం వైఎస్సారే తమను ఏం చేయలేక పోయారని అన్నారు. కాంగ్రెస్ మెడలు వంచి కేసీఆర్ తెలంగాణ తెచ్చారని తెలిపారు. అలాంటి కేసీఆర్‌కు ఏం చేయాలో తెలుసునని అన్నారు. నల్గొండ సభ జరిగి తీరుతుందని తేల్చిచెప్పారు. కోర్టుకు వెళ్లయినా అనుమతి తెచ్చుకుంటామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పార్టీ కీలక నేతలతో తెలంగాణ భవన్‌లో మంగళవారం నాడు సమావేశం అయ్యారు. ఈ సమావేశం దాదాపు రెండు గంటల పాటు సాగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సమావేశానికి సంబంధించిన విషయాలను మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మీడియాకు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం కేఆర్ఎంబీ సమావేశాన్ని చాలా

పూలే గురించి ఇప్పుడు గుర్తొచ్చిందా

పదేళ్ల పాటు ఎక్కడ పోయారో చెప్పాలి

ఎమ్మెల్సీ కవితకు కాంగ్రెస్ నేతల ఘాటు ప్రశ్న

హైదరాబాద్ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 06:మహాత్మా జ్యోతిరావు పూలే గురించి మాట్లాడే అర్హత బీఆర్ఎస్‌కు లేదని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. మంగళవారం నాడు గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... గులాబీ నేతలు ఒక చెప్పు చూపిస్తే.. తాము వెయ్యి చెప్పులు చూపిస్తామని హెచ్చరించారు. బాల్క సుమన్ ఎవడో తెల్పదని విమర్శించారు. కల్వకుంట్ల కుటుంబ అరాచకాలకు ఎంతో మంది బలయ్యారని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి పల్లె జీవితం నుంచి, ప్రజల్లో నుంచి వచ్చిన నాయకుడని తెలిపారు. ప్రగతిభవన్ గడీలను కూల్చి ప్రజలు తమ సమస్యలను చెప్పుకుంటున్నారని అన్నారు.అందెశ్రీ రాసిన గేయాన్ని తెలంగాణ రాష్ట్ర గీతంగా అమోదించిన ఘనత కాంగ్రెస్‌దని అన్నారు. సెప్టెంబర్ 17వ తేదీపై మాజీ సీఎం కేసీఆర్‌కు కనీస అవగాహన లేదని చెప్పారు. సబ్ ప్లాన్ కింద వచ్చిన నిధులన్నీ కేసీఆర్ కుటుంబం మింగేసిందని మండిపడ్డారు. కాంగ్రెస్‌పైనా ప్రజలకు విశ్వాసం పెరిగిందని తెలిపారు. కేసీఆర్ నియంత పాలనను ప్రజలు తొక్కి పాతరేశారని చెప్పారు. బీఆర్ఎస్ నేతలు చెప్పులు, చేతులు చూపించూడు మానుకోవాలని హెచ్చరించారు. తెలంగాణ కోసం జీవితాలను త్యాగం చేసిన చరిత్ర కాంగ్రెస్‌కు ఉందని ఎమ్మెల్యే మందుల సామేలు పేర్కొన్నారు. పదేళ్లలో మహాత్మా జ్యోతిరావు పూలే కల్వకుంట్ల కవితకు గుర్తుకు రాలేదా.. అని మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ ప్రశ్నించారు. మాజీ సీఎం కేసీఆర్ చెప్పిన సబ్ ప్లాన్, మూడెకరాల భూమి ఏమైందని నిలదీశారు. సలాంలు, గులాంలు చేసిన వారికే దళిత బంధు ఇచ్చారన్నారు. బీసీల గురించి, జ్యోతి రావు పూలే గురించి మాట్లాడే నైతిక హక్కు గులాబీ నేతలకు లేదన్నారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో సామాజిక వర్గాలు, కార్పొరేషన్లు అన్ని నిర్వీర్యం అయ్యాయని మండిపడ్డారు. ఓట్ల కోసమే కేసీఆర్ తెలంగాణలో సామాజిక వర్గాలను వాడుకున్నారని ఆరోపించారు. అధికారం కోల్పోయి కల్వకుంట్ల కుటుంబం మైండ్ బ్లాంక్ అయ్యిందన్నారు. ప్రభుత్వాన్ని పడగొట్టడానికి కల్వకుంట్ల తరం సరిపోతదా..? అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలు మొన్నటి అసెంబ్లీలో తగిన గుణపాఠం చెప్పిన కల్వకుంట్ల కుటుంబానికి సిగ్గు రాలేదని దెప్పిపొడిచారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా బీఆర్ఎస్‌కు ప్రజలు అదే గుణపాఠం చెబుతారని రాములు నాయక్ హెచ్చరించారు.

ఖభార్ధార్ బాల్కసుమన్

కొండపాక యదార్థవాది: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అనుచిత వ్యాఖ్యలతో అవమాన పరిచిన చెన్నూర్ మాజీ శాసనసభ్యుడు బాల్క సుమన్ పైన కాంగ్రెస్ నాయకులు కంప్లెయింట్ చేశారు. అధికారం కోల్పోయిన బీఆరెస్ నాయకులు మతి భ్రమించి నోరు పారేసుకుంటున్నారని ఈ పద్ధతి మార్చుకోకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయిని హెచ్చరించారు కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, విశ్వనాథ పల్లి, రవీందర్ నగర్ మాజీ సర్పంచ్ వాసరి లింగారావు. ప్రజల మనస్సు గెలిచే రీతిలో రేవంత్ రెడ్డి పాలన చూసి బీఆరెస్ నాయకులకు నిద్ర పట్టడం లేదన్నారు, నోటికి వచ్చినట్లు వాగితే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదన్నారు, విద్యార్థి నాయకునిగా మొదలైన నీ జీవితం ఇపుడు వందల కోట్లుకు అధిపతిగా ఎలా అయ్యావో ప్రజలు తెలుసని అన్నారు.మైనంపల్లికి ఘన స్వాగతంమల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి సిద్దిపేట కి వస్తున్న సందర్భంగా కొండపాక స్టేజీ వద్ద బోనాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం దుద్దెడ టోల్ ప్లాజా వద్ద గజమాలతో సత్కరించారు కొండపాక మండల కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమం లో ఉమ్మడి కొండపాక మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి , కొండపాక మండల ప్రస్తుత అధ్యక్షులు వాసరి లింగారావు. విశ్వ గ్రామాల పార్టీ అధ్యక్షులు కార్యకరలు పాల్గొనారు.

పంజాగుట్ట ప్రమాదం కేసు

మొదటిపేజీ తరువాయి...

ఇప్పటికే ఈ కేసులో పంజాగుట్ట ఇన్‌స్పెక్టర్‌తో పాటు బోధన్ ఇన్‌స్పెక్టర్‌ను కూడా అరెస్ట్ చేసినట్లు చెప్పారు. నిందితుడికి పోలీసులు సహకరించినట్లు ఆధారాలు ఉన్నాయన్నారు. ఈ కేసులో మొత్తం 16 మందిపై కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మార్చ్, 2022లో యాక్సిడెంట్ జరిగిందని.. ఈ యాక్సిడెంట్‌లో ఒక బాబు చనిపోయినట్లు తెలిపారు. ఈ కేసులో మాజీ ఎమ్మెల్యే షకీల్ కొడుకు రాహీల్‌ను తప్పించారనే వార్తలు వచ్చాయన్నారు. ఆ కేసును కూడా తిరిగి విచారణ చేస్తామన్నారు. ఆ కేసుకు సంబంధించి కోర్టులో ట్రయల్ జరుగుతోందని డీసీపీ విజయ్ కుమార్ వెల్లడించారు.

వారసత్వ ఉద్యోగాల్లో నిబంధనలు వద్దు

ఆదిలాబాద్ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 06: సింగరేణి వారసత్వ ఉద్యోగాల్లో సర్వీస్‌తో నిమిత్తం లేకుండా ఉద్యోగాలు ఇవ్వాలని ఏఐటీయూసీ డిమాండ్ చేసింది. వివిధ విభాగాల్లో విధులు నిర్వహించి అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్న సంవత్సరం కాలం ఉన్న కార్మికులందరికీ ఎలాంటి షరతులు లేకుండా వారసత్వ ఉద్యోగాలు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే దశలవారీ ఆందోళనలు చేపడతామన్నారు. ప్రభుత్వం ఉద్యోగ ప్రకటన చేసే వరకు పోరాటాలు కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఎలాంటి షరతులు లేకుండా ఒక్క రోజు సర్వీసు ఉన్న కార్మికుల వారసులందరికీ ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సుదీర్ఘ కాలంగా సింగరేణిలో విధులు నిర్వహిస్తూ సంస్థకు రూ.కోట్ల లాభాలను ఆర్జించేందుకు భాగస్వాములైన తమకు వారసత్వ ఉద్యోగాల్లో అవకాశం లేదని పేర్కొనడం అన్యాయమన్నారు. భూగర్భ గనుల్లోపనిచేస్తూ ఇంతకాలం సంస్థకు వీరు ప్రాణం పోశారని అన్నారు.

ఎస్సీ వర్గీకరణపై రాజ్యాంగ ధర్మాసనం విచారణ

మొదటిపేజీ తరువాయి...

విచారణలో భాగంగా అన్ని రాష్ట్రాల అభిప్రాయాలను రాజ్యాంగ ధర్మాసనం తెలుసుకోనుంది. ఎస్సీ, ఎస్టీ వర్గీకరణకు రాజ్యాంగం అనుమతి స్తుందా లేదా అన్నది రాజ్యాంగ ధర్మాసనం తేల్చనుంది. వర్గీకరణకు రాష్ట్ర శాసనసభలు సిద్ధంగా ఉన్నాయా. రిజర్వేషన్లకు సంబంధించి అసమానతలను తొలగించడానికి ప్రభుత్వాలు తీసుకున్న చర్యలేంటి వంటి వివరాలను ధర్మాసనం తెలుసుకోనుంది. గతంలో ఏపీ కల్పించిన వర్గీకరణను సుప్రీంకోర్టు కొట్టివేసిన విషయం విధితమే. అయితే వర్గీకరణకు సంబంధించి రాజ్యాంగ సవరణ చేయాలని ఉషా మెహ్రా కమిషన్ అభిప్రాయపడింది. ఉషా మెహ్రా కమిషన్ సిఫార్సులను కేంద్రం పరిగణనలోకి తీసుకోనుంది. ఎస్సీ వర్గీకరణపై కేంద్రం ఆధ్వర్యంలో కూడా ఇప్పటికే ప్రత్యేక కమిటీ ఏర్పాటైంది. కేబినెట్ కార్యదర్శి రాజీవ్ గౌబ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల కమిటీని కేంద్రం ఏర్పాటు చేసింది. కమిటీలో కేంద్ర హోంశాఖ, న్యాయశాఖ, గిరిజన, సామజిక న్యాయ శాఖల కార్యదర్శులను సభ్యులుగా కేంద్రం నియమించింది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కమిటీ ఏర్పాటుకు ప్రధాని నరేంద్ర మోదీ హామీ ఇచ్చిన విషయం తెలిసిందే.

ప్రాతిపదికన విభజించిన ఈ దేశంలో ఇది అతి పెద్ద సవాలుగా ఉంది. పెద్ద ఉదారవాదులంతా యూసీసీని వ్యతిరేకిస్తున్నారు. యూసీసీని అమలు చేసే అవకాశాలు మెండుగా వచ్చాయి.ప్రయోగాత్మకంగా ముందు ఉత్తరాఖండ్‌లో అమలు చేయబోతున్నారు. శుక్రవారం ఫిబ్రవరి 2న ఐదుగురితో కమిటీ ప్రభుత్వానికి తన నివేదిక ఇచ్చింది. కేబినెట్ సమావేశంలో దీన్ని ఆమోదించబోతున్నారు. ఆ తర్వాత ఫిబ్రవరి 5 నుంచి 8 మధ్య అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టి బిల్లు ఆమోదించనున్నారు.2024 సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఉమ్మడి పౌర స్మృతి (యూనిఫార్మ్? సివిల్? కోడ్?) వ్యవహారం మళ్లీ ఊపందుకుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పాటు అనేక మంది బీజేపీ నేతలు యూసీసీ కోసం ప్రచారాలు చేస్తున్నారు. ఇండియాలో యూనిఫార్మ్? క్రిమినల్? కోడ్? ఇప్పటికే అమల్లో ఉంది. అంటే.. నేరానికి పాల్పడే వారికి మతం, సమాజం వంటి అంశాలతో సంబంధం లేకుండా శిక్షలు అమలవుతున్నాయి. ఉమ్మడి పౌర స్మృతి కూడా ఒకరకంగా ఇలాంటిదే! కానీ చాలా క్లిష్టమైన విషయం. ప్రజల వ్యక్తిగత వ్యవహారాలైన పెళ్లి, విడాకులు, ఆస్థి పంపకాలు, దత్తత వంటి అంశాల్లో మతానికి సంబంధం లేకుండా ఒకే విధమైన చట్టాన్ని తీసుకురావడమే యూనిఫార్మ్? సివిల్? కోడ్?.ఇండియాలో ప్రస్తుతం మతం ఆధారంగా వ్యక్తిగత చట్టాలు అమల్లో ఉన్నాయి. వాటన్నింటినీ తొలగించి, వాటి స్థానంలో ఒకే ఒక్క చట్టాన్ని తీసుకురావడం ఈ యూసీసీ.రాజ్యాంగాన్ని రచించిన వారు ఆర్టికల్? 44లో ఈ ఉమ్మడి పౌర స్మృతిని ప్రస్తావించారు. దేశ ప్రజల ఉమ్మడి పౌర స్మృతి కోసం ప్రభుత్వం ప్రయత్నించాలని పేర్కొన్నారు. అయితే.. ఈ అంశంలో ఉన్న సున్నితత్వాన్ని గ్రహించిన రాజ్యాంగ రూపకర్తలు.. యూసీసీని అమలు చేసే విషయంలో ప్రభుత్వానికే స్వేచ్ఛనిచ్చారు.వాస్తవానికి ఈ యూనిఫార్మ్? సివిల్? కోడ్?పై ప్రభుత్వాలు మాట్లాడటం ఇది కొత్త విషయం ఏం కాదు. బీజేపీ కన్నా ముందే.. కేంద్రంలోని చాలా ప్రభుత్వాలు చాలాసార్లు ఈ ఉమ్మడి పౌర స్మృతిపై చర్చలు జరిపాయి. కానీ ఇప్పటివరకు యూసీసీ కార్యరూపం దాల్చలేదు. ఎందుకంటే.. యూసీసీని అమలు చేయడం చాలా కష్టమనే చెప్పుకోవాలి.ఎన్నో మతాలు, విభిన్న ఆచారాలు, సాంప్రదాయాలు, భిన్నత్వాలకు నెలవు భారత దేశం. ఇక్కడ చాలా వరకు అంశాలు మతాలు, ఆచార వ్యవహారాలతో ముడిపడి ఉంటాయి. హిందువులు, ముస్లింలు, సిక్కులు, క్రైస్తవులకు వేరువేరుగా చట్టాలు ఉన్నాయి. పెళ్లి నుంచి విడాకుల వరకు, ఆస్థి పంపకం నుంచి డబ్బు విషయం వరకు అన్నింటికీ వేరువేరు చట్టాలు ఉన్నాయి. అలాంటి భారత దేశంలో యూసీసీని అమలు చేయాలంటే చాలా కష్టపడాల్సి ఉంటుందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.ఇండియాకు యూసీసీ అవసరం ఉందని, దానికి మద్దతిచే వారు చెబుతుంటారు. ఉమ్మడి పౌర స్మృతితో లింగ సమానత్వం ఏర్పడుతుందని, మహిళలకు అన్ని రంగాల్లో అవకాశాలు మెరుగుపడతాయని అంటున్నారు. ఇది నిజమే. ఉమ్మడి స్మృతితో సమాన హక్కులు లభిస్తాయి. మహిళలకు వ్యతిరేకంగా ఉన్న కొన్ని సున్నితమైన, వివాదాస్పదమైన అంశాలను సైతం తొలగించవచ్చు.మరోవైపు యూనిఫార్మ్? సివిల్? కోడ్?తో దేశం మొత్తం ఒక్కటవుతుందని, ఐకమత్యంతో ముందుకు వెళ్లే అవకాశం ఉంటుందని, ప్రజల్లో లౌకికవాదం పెంపొందుతుందని విశ్లేషకులు చెబుతున్నారు.యూసీసీని అమలు చేయడమే అతిపెద్ద ప్రతికూల విషయం అని విమర్శలు అంటుంటారు. భిన్న మతాలు, ఆచారాలకు నిలవు అయిన ఇండియాలో యూసీసీ వంటి చట్టాల అమలు అసాధ్యమని, ఒక వేళ అమలు చేసినా.. ప్రజల మత స్వేచ్ఛపై భారీ ప్రభావం పడుతుందన్నది విమర్శకుల వాదన.మరోవైపు ఉమ్మడి పౌర స్మృతితో మైనారిటీలపై అధిక ప్రతికూల ప్రభావం పడుతుందని విమర్శలు అంటున్నారు. ఇప్పుడున్న వ్యక్తిగత చట్టాలు.. మతాల అనుగూణంగా ఉన్నాయని, వాటినే ప్రజలు అమలు చేస్తున్నారని చెబుతున్నారు. వీటి స్థానంలో యూసీసీని తీసుకొస్తే.. మైనారిటీలకు ఉన్న ప్రత్యేక హక్కులు బలహీనపడే ప్రమాదం ఉందని ఆరోపిస్తున్నారు. వీటిని పరిగణలోకి తీసుకుని యూనిఫార్మ్? సివిల్? కోడ్?ను రూపొందించినా.. క్షేత్రస్థాయిలో అమలు చేయడం కష్టమని స్పష్టం చేస్తున్నారు.దేశంలోని పార్టీలు.. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ఈ యూసీసీని వాడుకోవడం దురదృష్టకరమని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. తమతమ నియోజకవర్గాల్లో ప్రజలను ప్రసన్నం చేసుకునేందుకు, తరచుగా ఈ యూనిఫార్మ్? సివిల్? కోడ్? అంశాన్ని లేవనెత్తి, ఈ ప్రయోజనాలుంటాయి.. ఆ ప్రయోజనాలంటూ యని వారికి చెబుతున్నారని అంటున్నారు.ఇలా ప్రతిసారి రాజకీయాలు అడ్డుపడుతుండటంతో.. ఉమ్మడి పౌర స్మృతిపై అసలైన, అవసరమైన చర్చలు తగ్గిపోతున్నాయన్నది విశ్లేషకుల మాట. ఫలితంగా యూసీసీలోని సానుకూల, ప్రతికూల అంశాలపై చర్చలు జరగటం లేదన్నది వారి అభిప్రాయం.

విజయవాడ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 06: చంద్రబాబుకు అత్యంత సన్నిహితుల్లో సుజనా చౌదరి ఒకరు. తెలుగుదేశం పార్టీలో ఒక వెలుగు వెలిగారు. రాజ్యసభ పదవి ఇచ్చి.. కేంద్రమంత్రిగా కూడా అవకాశం ఇచ్చారు. అటువంటి సుజనా చౌదరి ఎన్నికల తరువాత బిజెపిలో చేరారు. చంద్రబాబు దగ్గరుండి బిజెపిలోకి పంపించారని కామెంట్ ఇప్పటికీ ఉంది. బిజెపిని తెలుగుదేశం పార్టీకి దగ్గర చేయాలని గత ఐదు సంవత్సరాలుగా సుజనా చౌదరి ప్రయత్నిస్తూనే ఉన్నారు. అయితే ఆ ప్రయత్నాలేవీ పెద్దగా ఫలించలేదు. అయినా పట్టువదలని విక్రమార్కుడిలా ప్రయత్నిస్తూనే ఉన్నారు. ఇప్పుడు ఎన్నికలు సమీపించడంతో బిజెపి కూడా ఒక నిర్ణయానికి రావాల్సిన పరిస్థితి వచ్చింది.అయితే బిజెపి అనుకూల నిర్ణయం తీసుకుంటే ఒకలా..వ్యతిరేక నిర్ణయం తీసుకుంటే మరోలా.. సుజనా చౌదరి డిసైడ్ అవుతారని ప్రచారం జరుగుతోంది. ఒకవేళ పొత్తుకు బిజెపి అంగీకరిస్తే ఆ పార్టీ అభ్యర్థిగా..లేకుంటే తెలుగుదేశం పార్టీలో చేరి ఆ పార్టీ అభ్యర్థిగా లోక్ సభకు పోటీ సుజనా చౌదరి భావిస్తున్నారు. అయితే అది ఎంతవరకు సాధ్యం అన్నది చూడాలి.సుజనా చౌదరిది కమ్మ సామాజిక వర్గం.గుంటూరు, కృష్ణా పార్లమెంట్ స్థానాల పరిధిలో ఆ సామాజిక వర్గం అధికం. దీంతో ఒకచోట సుజనా చౌదరిని రంగంలోకి దించితే సునాయాస విజయం దక్కుతుందని అంచనా వేస్తున్నారు. అయితే బిజెపి పొత్తుకు సమ్మతిస్తే సుజనా చౌదరికి లైన్ క్లియర్ అయినట్టే. ఎందుకంటే సుజనా చౌదరి బిజెపి కంటే.. టిడిపి నాయకత్వానికి ఇష్టుడైన నేత. పేరుకే బిజెపి పొత్తు సీటు కానీ.. సుజనా చౌదరి చంద్రబాబుకు సొంత మనిషి, అయితే బిజెపి పొత్తుకు ముందుకు రాకుంటే మాత్రం సుజనా చౌదరి టిడిపిలో చేరే అవకాశం ఉంది. అయితే ఇప్పటికే ఆ రెండు పార్లమెంట్ స్థానాల పరిధిలో అశావాహులు ఎక్కువగా ఉన్నారు. ఒకరిద్దరు ఎన్నారైలు సైతం తమ ప్రయత్నాల్లో ఉన్నారు. సరిగ్గా ఇటువంటి సమయంలోనే సుజనా చౌదరికి టిడిపి టికెట్ ఇస్తే ఇబ్బందికర పరిస్థితులు ఎదురయ్యే అవకాశం ఉంది. అందుకే వీలైనంతవరకు బిజెపిని పొత్తు కోసం ఒప్పించేందుకు సుజనా ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. అప్పుడే ప్రత్యక్ష ఎన్నికల్లో ఎంపి కావాలన్నా తన కోరిక నెరవేరే అవకాశం ఉంది.

తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

గ్రూప్-1 లో మరో 60 పోస్టుల పెంపు 563కు పెరిగిన పోస్టుల సంఖ్య

హైదరాబాద్ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 06: తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గ్రూప్ 1లో పోస్టుల సంఖ్యను పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. మొత్తం 60 పోస్టులు అదనంగా పెంచింది. గతంలో 503 పోస్టులకు టీఎస్సీయస్సీ నోటిఫికేషన్ ఇచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా మరో 60 పోస్టులకు అమోదం తెలపడంతో ఆ సంఖ్య 563కు పెరిగింది. మొత్తం పోస్టులకు వీలైనంత త్వరలో నోటిఫికేషన్ ఇవ్వాలని తెలంగాణ సర్కార్ టీఎస్‌పీఎస్సీకి ఆదేశాలు జారీ చేసింది. కాగా గ్రూప్-1లో 19 విభాగాల్లో 503 పోస్టులను ఇంటర్వ్యూలు లేకుండానే భర్తీ చేయాలని గత ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ప్రిలిమ్స్, మెయిన్స్ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేయాలని టీఎస్‌పీఎస్సీ అప్పట్లో నిర్ణయించింది. ఈ మేరకు ఏర్పాట్లు కూడా చేసి గతేడాది జూన్ 11న ప్రిలిమ్స్ రాత పరీక్షను నిర్వహించింది. ఈ పరీక్షకు దాదాపు 2.32లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు. అయితే అనూహ్యంగా పేపర్ లీకేజీకి వ్యవహారం బయటపడటంతో పెద్ద ఎత్తున దుమారం రేగింది. గ్రూప్ 1తో సహా పలు పరీక్షల పేపర్లు రాత పరీక్షకు ముందే వివిధ వ్యక్తుల చేతుల్లోకి చేరినట్లు సీబీఐ ఆధారాలతో సహా నిరూపించింది. దీంతో గ్రూప్ 1తోపాటు పలు పరీక్షలను రద్దు చేస్తూ హైకోర్టు తీర్పు వెలువరించింది. ఆ తర్వాత హైకోర్టు ఆదేశాల మేరకు రెండో సారి గ్రూప్ 1 పరీక్షను టీఎస్సీయస్సీ నిర్వహించింది. ఆ పరీక్ష కూడా రద్దయిన విషయం తెలిసిందే. తాజాగా పెరిగిన పోస్టులతో కొత్తగా మరోమారు గ్రూప్ 1 నోటిఫికేషన్ ఇచ్చి, సజావుగా పరీక్షలను నిర్వహించాలని యోచిస్తోంది.రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయంతో గ్రూప్-1 పోస్టుల సంఖ్య 563కి చేరాయి. 2022 ఏప్రిల్ లో 503 పోస్టులకు టీఎస్‌పీఎస్‌సీ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ సమయంలో 3,50,000 మంది దరఖాస్తు చేసుకున్నారు. 2022 అక్టోబర్‌లో గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించగా.. 2,80,000 మంది హాజరయ్యారు. అయితే, ప్రిలిమ్స్ ఫలితాలు విడుదలైనా.. పేపర్ లీకేజ్ కారణంగా ఆ పరీక్ష రద్దైంది. దాంతో 2023 జూన్‌లో మళ్లీ పరీక్షలు నిర్వహించారు. దీనిపై పలువురు అభ్యర్థులు కోర్టును ఆశ్రయించగా.. పరీక్షల నిర్వహణలోని లోపాల నేపథ్యంలో పరీక్షలను రద్దు చేయాలని కోర్టు తీర్పునిచ్చింది. మరోవైపు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సుప్రీంకోర్టును సైతం ఆశ్రయించింది. కానీ, కోర్టులో ఇంత వరకు వాదనలు జరుగలేదు.

వచ్చే ఎన్నికల్లో విజయం సాధించి వస్తాం

పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశ పెట్టేది మేమే
గతంలో చంద్రబాబు ఎందుకు సంపద సృష్టించలేదు
మోసపూరిత హామీలతో చంద్రబాబు వస్తున్నారు
విభజనతో ఎపి ఎంతో నష్టపోయింది
గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానంపై సిఎం జగన్

అమరావతి, : వచ్చే ఎన్నికల్లో మరోమా విజయం సాధించి అధికారంలోకి వస్తామని, పూర్తిస్థాయి బడ్జెట్ సమర్పిస్తామని సిఎం జగన్ అన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చడం ద్వారా ప్రజల మన్ననలు పొందామని అన్నారు. చంద్రబాబు సంపద సృష్టిస్తానంటూ మోసం చేస్తున్నారని, గత 14 ఏళ్లలో ఎందుకు అపని చేయలేకపోయారని అన్నారు.గత చంద్రబాబు ప్రభుత్వ విధానాల వల్ల విద్య, వ్యవసాయం, మహిళా సాధికారత లాంటి రంగాలు కుదేలయ్యాయని సీఎం జగన్ అసెంబ్లీలో వ్యాఖ్యానించారు. అలాంటి చంద్రబాబు కొత్తకొత్త హామీలతో ప్రజలను మోసం చేసేందుకు బయలుదేరారని తూర్పారాబట్టారు. ఆచరణ సాధ్యం కానీ హామీలు ఇస్తున్నారని మండిపడ్డారు. అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానం పై జగన్ మాట్లాడారు. ఐదేళ్లలో చంద్రబాబు రైతులకు రూ.15వేలకోట్లు కూడా ఇవ్వలేదని.. పొదుపు సంఘాల వడ్డీ కూడా మాఫీ చేయలేదన్నారు. ప్రతీ రాష్ట్రానికి ఒక ఎకనామిక్ పవర్ హౌజ్ ఉండాలి. అలాంటి పవర్‌హౌజ్ లేకపోతే రాష్ట్ర ఆదాయాలు ఎప్పటికీ పెరగవన్నారు. ఉమ్మడి ఆస్తిగా నిర్మించుకున్న హైదరాబాద్‌ను కోల్పోయాం .. రాష్ట్ర విభజన తర్వాత ఇప్పటికీ రెవెన్యూ లోటు వెంటాడుతోందన్నారు. రాష్ట్ర తలసరి ఆదాయం తగ్గిపోయింది ..అందుకే విశాఖ గురించి పదే పదే చెబుతున్నానన్నారు. రాష్ట్రం ఆర్థికంగా ఎదగడానికి పెద్ద పెద్ద నగరాలు అవసరం .. ఓ హైదరాబాద్, బెంగళూరు, చెన్నై లాంటి నగరాలు ఉండాలన్నారు. ఇలాంటి పరిస్థితిని ఎవరూ ఊహించలేదని వ్యాఖ్యానించారు. 2024 ఎన్నికల్లో చంద్రబాబు అధికారంలోకి మరో కొత్త డ్రామా మొదలు పెట్టారని సీఎం జగన్ అన్నారు. వేరే రాష్ట్రాల్లో ప్రజల్ని అకట్టుకున్న వాగ్దానాలను తీసుకొని తల్లికి వందనం అంటూ చంద్రబాబు మరో కొత్త డ్రామా మొదలు పెట్టారన్నారు. చంద్రబాబు ఏ మ్యానిఫెస్టో తీసుకున్నా మోసాలేనన్నారు. 1994, 1999, -2014లో ఇచ్చిన మేనిఫెస్టోల్లోనూ అన్నీ మోసాలే కనపడతాయన్నారు. పేదలకు మళ్లీ మోసం చేసేందుకు చంద్రబాబు సిద్ధం అయ్యారు. తొలి సంతకాలు, సామాజిక వర్గాలు, రైతులు, పిల్లలు, అక్కచె÷-లలెమ్మలు, నిరుద్యోగు లకు ఇచ్చిన దాదాపు 655 వాగ్దానాలుచ్చి.. వాటిల్లో పది శాతం కూడా తీర్చకుండా.. మేనిఫెస్టోను మాయం చేశాడంటే పరిస్థితి ఏమిటన్నది అనేది... ఇలాంటి వ్యక్తిని 2024 ఎన్నికల్లో నమ్మడం కరెక్టేనా అని ఆలోచించుకోవాలను సీఎం జగన్ ప్రజలను కోరారు. ఎలాగూ ప్రజలు తమకు అధికారం ఇవ్వరని అనుకుంటన్న చంద్రబాబు గ్యాంబ్లింగ్ తరహాలో హామీలిస్తున్నాడు.వేర్వేరు రాష్ట్రాల్లోని హామీలను పట్టుకుని పేకాట ఆడటం మొదలుపెట్టాడని విమర్శించారు. చంద్రబాబు అంటే గుర్తొచ్చేది వెన్నుపోటంటూ .. అసెంబ్లీ సమావేశాల్లో తమ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చెబుతూ.. ప్రతిపక్ష నేత చంద్రబాబును విమర్శించారు. చంద్రబాబు పేరు చెబితే ఏ సంక్షేమ పథకమైనా గుర్తొస్తుందా అని ప్రశ్నించారు. అన్ని సామాజిక వర్గాలను మోసం చేసి.. ఇప్పుడు మళ్లీ ఒక్క అవకాశం ఇమ్మని అడుగుతున్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఏంచేశారని ప్రశ్నించారు. 14 ఏల్లు అధికారంలో ఉంటే ఎందుకు సంపద సృష్టించలేదన్నారు. మామగారైన ఎన్టీఆర్‌ను వెన్నుపోటు పొడిచి సీఎం సీట్లో కూర్చొన్నారని సీఎం జగన్ అన్నారు. ఏపీ ప్రజలను మోసం చేసేందుకు జాతీయ పార్టీలతో అవగాహన కుదుర్చుకొని కుట్రలు, కుతంత్రాలు, పొత్తులు పెట్టుకుంటున్నారన్నారు. చంద్రబాబు మోసం చేసేందుకు మళ్లీ రంగు రంగుల మ్యానిఫెస్టోను తీసుకొచ్చేందుకు టీడీపీ అధినేత చంద్రబాబు సిద్ధమయ్యారని సీఎం జగన్ అన్నారు. 2015-19 మధ్య కేంద్రం ఇచ్చిన పన్నుల వాటా కేవలం 31.5 శాతమేనన్నారు. 15వ ఆర్థిక సంఘం 41 శాతం సిఫారసు చేసిన మనకు 31 శాతం మాత్రమే దక్కిందన గుర్తు చేశారు. బాబు హయాంలో 35 శాతం వరకైనా తగ్గింది. మేము అధికారంలోకి వచ్చేటప్పటికీ బాగా తగ్గిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి పన్నుల వాటా 2023-23లో 38 000 కోట్లకు చేరుకుందన్నారు. కరోనా కారణంగా రెండు ఆర్థిక సంవత్సరాలు తీవ్రంగా నష్టపోయామని.. ఆదాయం తగ్గడంతో పాటు ఖర్చులూ పెరిగాయన్నారు. ఇలాంటి పరిస్థితి వస్తుందని ఎవరూ ఊహించలేదు ... ఎన్నో కష్టాల్ని ఎదుర్కొని ఐదేళ్లు పాలించామనితెలిపారు. లంచాలు, వివక్ష లేకుండా పారదర్శక పాలన అందించామని.. రూ.2లక్షల 55 వేల కోట్లు పేదల ఖాతాల్లో వేశామని జగన్తెలిపారు. నాన్ డీబీటీ ద్వారా రూ.లక్షా 76 వేల కోట్లు అందించా మన్నారు. దురదృష్టవశాత్తూ మనకు శత్రువులు ఎక్కువ .. గోల చేసే వాళ్లు ఎక్కువ.. ఒకే విషయాన్ని మళ్లీమళ్లీ చెబుతూ గందరగోళం సృష్టించే వాళ్లూ ఎక్కువేనన్నారు.

నిజామాబాద్ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 06: ఉపాధి పనులకు సంబంధించి బిల్లుల చెల్లింపులో ఆలస్యం కారణంగా గ్రామాల్లో కూలీలు పనులకు రావడానికి ఇష్టపడడం లేదు. వారానికి ఒకసారి కూలీ డబ్బులు చెల్లించాల్సి ఉంటుంది. కానీ కేంద్రం నుంచి నిధులు సకాలంలో విడుదల కాకపోవడం మూలంగా నెలలతరబడి ఈ పనులకు వెళ్తున్న కూలీలు వేతనాలు కోసం ఎదురుచూడాల్సి వస్తోంది. దీంతో చాలా మంది ఈ పనులపై అనాసక్తి చూపిస్తున్నారు. ముఖ్యంగా చాలా గ్రామాల్లో పనులు చేపట్టేందుకు అనువైన వాతావరణం ఉన్నప్పటికీ.. క్షేత్రస్థాయిలో సిబ్బంది నిర్లక్ష్యం ఫలితంగా పనులు కొనసాగడం లేదు. కేవలం వేసవిలో మాత్రమే ఈ పనులను చేపడుతున్నారు. పలురకాల పనులు చేయించేందుకు అవకాశం ఉన్నప్పటికీ..చాలా చోట్ల అమలు కావడం లేదు. కొన్ని చోట్ల సిబ్బంది ప్రత్యేకశ్రద్ధ కనబర్చి ఈ పనులను చేపడుతు న్నారు. ఫలితంగా పల్లెల్లో కూలీ పనులు లభించక పేదలు తీవ్రంగా ఇబ్బందులు పడాల్సివస్తోంది.పల్లెలో అనేకమంది పేదలు కూలీ పనులపైనే ఆధారపడి జీవిస్తున్నారు. వ్యవసాయ పనులతో పాటు ప్రస్తుత ఉపాధిహామీ పథకంపైనే నమ్మకం పెట్టుకున్నారు. ఉదయం పూట ఈ పనులకు వెళ్లిన తర్వాత మళ్లీ వ్యవసాయ పనులకు వెళ్తున్నారు. దీంతో పేదలకు ఈ ఉపాధి డబ్బులు ఆర్థికంగా చేదోడుగా నిలుస్తున్నాయి.జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల్లో సమావేశం నిర్వహిస్తే ఇరు శాఖల అధికారుల మధ్య సమన్వయం కుదిరే అవకాశముంది. గ్రామాల్లో అవసరమైన పనుల ఎంపిక కోసం క్షేత్రస్థాయిలో కసరత్తు చేసి ప్రతిపాదనలు రూపొందించాలని సూచించారు. నిజంగానే అలాచేసివుంటే ఉపాధిహామీ పథకంలో అనుసంధానించిన ఆయా శాఖల అధికారుల సమన్వయంతో మరింత మెరుగైన పనితీరుకు అస్కారం ఏర్పడేది. నిజానికి ఇదంతా ఓ గందరగోళ వ్యవహారంగా ఉంది.

టెన్త్‌లో ఉత్తమ ఫలితాల సాధనే లక్ష్యం

సన్నద్ధం చేస్తున్న జిల్లా విద్యాశాఖ

జగిత్యాల యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 06: పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా ప్రణాళిక సిద్ధం చేశామని జిల్లా విద్యాధికారులుతెలిపసారు. ఈ మేరకు టీచర్లను, విద్యార్థులను సన్నద్ధం చేశామని అన్నారు. ఈ మేరకు మండలాలవారీగా సమీక్ష చేస్తున్నామని అన్నారు. ఉత్తమ ఫలితాల సాధనకు ప్రతి ఒక్కరూ నిబద్ధతతో కృషి చేయాలనిఅన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు పదోతరగతి విద్యార్థులకు సంబంధించి పరీక్షలకు సిద్ధం చేస్తున్న తీరు, చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. పాఠశాలల వారీగా పదో తరగతి విద్యార్థులకు అందిస్తున్న బోధన, పరీక్షలకు సిద్ధం చేస్తున్న విధానంపై ప్రధానోపాధ్యాయులు, సబ్జెక్టుల వారీగా ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో వంద శాతం విద్యార్థులు ఉత్తీర్ణ సాధించాలనీ, అందుకు అనుగుణంగా కార్యాచరణతో ముందుకు వెళ్లాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. ఇదిలావుంటే ఉమ్మడి సర్వీసు నిబంధనల అమలుకు సుప్రీం కోర్టు మార్గం సుగమం చేయడంపై ఉపాధ్యాయ సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

అడవుల రక్షణకు కఠిన చర్యలు

భద్రాద్రి కొత్తగూడెం, : జిల్లాలో అటవీ భూములను ఆక్రమించే వారిని, అటవీ జంతువులను వేటాడే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసారు. ఇలాంటి వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోబోతున్నారు. ఇందు కోసం పోలీస్, అటవీశాఖలు సంయుక్తంతో పనిచేసి అటవీ సంపదను కాపాడాలన్న లక్ష్యంతో కార్యాచరణ సిద్ధం చేశారు. అటవీ, పోలీస్ శాఖలు సమ న్వయంతో జిల్లాలో అటవీ సంపదను కాపాడుకోవాలని అన్నారు. అటవీ సంపద ఎక్కువగా ఉన్న జిల్లాల్లో ఒక్కటైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అటవీ సంపద అక్రమార్కుల పాలు కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. అటవీ సంపదను కాపాడుకునేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళికలు తయారు చేయాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న చెక్‌పోస్టులతో పాటు అదనంగా అరు చెక్‌పోస్టుల ఏర్పాటునకు ప్రభుత్వానికి నివేదిక పంపినట్లు తెలిపారు. కలప అక్రమ రవాణా చేసే వారిపై ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఏజెన్సీ గ్రామాల్లో అటవీ సంపదను దోచుకునే వారిపై ఇకనుంచి సమాచారాన్ని సేకరించి వారిపై కఠిన చర్యలు తీసుకునే విధంగా చర్యలు చేపడతామని అన్నారు.అటవీ భూముల అక్రమణ దారులపై చట్టపరంగా చ ర్యలు తీసుకునే విధంగా పోలీస్ శాఖ, అటవీ శాఖ సమన్వయంతో పనిచేసే విధంగా ప్రణాళికను రూపొందిస్తున్నారు.

హైదరాబాద్ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 06: నేటి సమాజంలో పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ స్మార్ట్‌ఫోన్లకు అతుక్కుపోతున్నారు. ముఖ్యంగా పిల్లలు ప్రతి దానికీ మారాం చేయడం.. వారిని తల్లిదండ్రులు మొబైల్ ఫోన్ ఇచ్చి బుజ్జగించడం నిత్యకృత్యంగా మారింది. ఏ ఇంట్లో చూసినా పనిపిల్లలు మొదలుకొని పదేండ్ల పిల్లల వరకు మొబైల్ ఇవ్వకపోతే ముద్ద ముట్టడం లేదు. కానీ, ఇది మంచి పద్ధతి కాదని 'వన్ లైఫ్' స్వచ్ఛంద సంస్థ స్పష్టం చేసింది. సమాజంలో ఎక్కువగా 11–18 ఏండ్ల వయస్కులు ఫోన్లు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్లకు బానిసలుగా మారుతున్నట్లు వెల్లడించింది. అతిగా మొబైల్ మైకంలో పడితే కండ్లకు లేని సమస్యలను కొనితెచ్చుకున్నట్లేనని హెచ్చరించింది. తల్లిదండ్రులు చిన్న చిన్న ఉట్కాలతో చిన్నారులను మొబైల్ నుంచి దూరం చేయాలని సూచించింది.

దూరం చేద్దామిలా..: రెండేండ్ల లోపు చిన్నారులకు ఫోన్లు, ట్యాబ్‌లు, ఇతర గ్యాడ్జెట్లు ఇవ్వకూడదు. వారు తల్లిదండ్రులు లేదా తోబుట్టువుల సంరక్షణలోనే ఉండాలి. 5–17 ఏండ్లలోపు పిల్లలు రోజులో 2 గంటలకు మించి ఫోన్ ఉపయోగించకుండా చూడాలి. మొబైల్ ఫోన్లకు అతుక్కుపోయిన పిల్లలపై తల్లిదండ్రులు కేకలు వేయడం, అరవడం సమస్యకు పరిష్కారం కాదు. ముందు వారికి సెల్‌ఫోన్‌ను దూరం చేయడంపై దృష్టి సారించాలి. అందులో భాగంగా ఇంట్లో పిల్లలతో ఉన్నపాటి చర్చలు, ఇతర కార్యక్రమాలు చేపట్టాలి. వారు ఆటలకు అంకితమయ్యేలా చూడాలి. కొత్త అభిరుచులను అలవాటు చేయాలి. వారిలోని సృజనాత్మక ఆలోచనలను వెలికితీసి, వాటికి కార్యరూపమిచ్చేలా ప్రోత్సహించాలి. పడుకునే ముందు పిల్లలకు ఫోన్లు ఇవ్వరాదు. వారంలో ఒక రోజు ఫోన్ లేకుండా తినే రోజుగా (నో ఫోన్‌డేగా) పాటించాలి. స్టడీ అవర్స్‌లో సోషల్ మీడియాకు దూరంగా ఉండాలి. రంగులు వేయడం, పెయింటింగ్, చెట్లు ఎక్కడం, సైక్లింగ్, గార్డెనింగ్, పార్కులకు తీసుకెళ్లడం, స్పోర్ట్స్‌తో నిత్యం కలవడం, పెన్సిల్ ప్రయోగాలు నిర్వహించడం ద్వారా ఫోన్ వాడకాన్ని తగ్గించవచ్చు. అనర్థాలు అనేకం: అతిగా ఫోన్లు వీక్షించడం వల్ల దృష్టి లోపాలు తలెత్తుతాయి. కంటిచూపు మందగిస్తుంది. మానసికంగా బలహీనపరుస్తుంది. అతిగా స్పందించే తత్వాన్ని పెంచుతుంది. ఫోన్లకు అతుక్కుపోవడం వల్ల మానవ సంబంధాలు దెబ్బతింటాయి. సామాజిక నైపుణ్యాలపైనా దుష్ప్రభావం పడుతుంది. చదువు మందగిస్తుంది. చూకుడు స్వభావం పెరుగుతుంది. చిరాకు, మానసిక స్థితిలో మార్పులు, నిద్రలేమి, తలనొప్పి, నిరాశ, అందోళన తదితర సమస్యలు వ్యసనాలకు దారితీస్తాయి. స్క్రీన్ టైమ్ అధికమైతే కండ్లతోపాటు వెన్నుపూస, మోచేయి మందిగిస్తుంది. మొబైల్ స్క్రీన్ నుంచి వెలువడే నీలి రంగు కాంతి మెదడులో మెలటోనిన్‌ను ఉత్పత్తిని నిరోధిస్తుంది. దీంతో మోచేయి నిద్రపోతుంది. ఇది ఏకాగ్రతను దెబ్బతీస్తుంది.

పిల్లలున్నదే డిజిటల్ ప్రపంచంలో: నేటి తరం పిల్లలు డిజిటల్ ప్రపంచంలో పెరుగుతున్నారు. మొబైల్‌ఫోన్లు, టీవీలు, కంప్యూటర్లు వారి జీవితాన్ని ప్రభావితం చేస్తున్నాయి. ఎలక్ట్రానిక్ ఉపకరణాల వినియోగంలో చిన్నారుల కండ్ల, మోచేయి వనికీరు దెబ్బతింటున్నది. దీంతో ఒబేసిటీ (ఊబకాయం), నిద్రలేమి, మానసిక సమస్యలు తలెత్తి చదువుల్లో వెనకబడుతున్నారు. తల్లిదండ్రులు పిల్లలపై అరిస్తే లాభముండదు. ఆలోచనలకు పదునుపెట్టి వారి నుంచి స్మార్ట్‌ఫోన్లను దూరంచేయాలి. ఇతర అలవాట్ల పట్ల అకర్షితులయ్యేలా ప్రోత్సహించాలి.

దోమల దండయాత్రతో బెంబేలెత్తుతున్న జనం

కర్నూలు యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 06: కర్నూల్ నగరంలో దోమల దండయాత్ర తో జనం బెంబేలెత్తుతున్నారు. గత 20 రోజులుగా నగరంలోని అన్ని ప్రాంతాల్లో దోమల బెదద తీవ్రంగా మారింది. నగరంలోని మురికి కాలువలను శుద్ధం చేయకపోవడంజ్ నగర పరిసరాల్లో ఉన్న హంద్రీ, కేసీ కాలువ, తుంగభద్ర నదులలోని నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో దోమల ఉద్భతి అధికంగా కనిపిస్తుంది. కర్నూల్ నగరంలో సాయంత్రం అయితే చాలు నగరంలోని అన్ని ప్రాంతాల్లో దోమల దండయాత్ర ప్రారంభమవుతుంది. దీంతో నగర ప్రజలు బయటికి రావాలంటేనే భయపడే పరిస్థితిలో నెలకొన్నాయి. గతంలో ఎన్నడూ లేనివిధంగా కర్నూలు నగరంలో దోమల ఉద్భతి అధికంగా కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. నగరంలోని చాలా ప్రాంతాలలో మురికినీటి కాలువలను తరచూ శుభ్రం చేయకపోవడంతో పాటు ఈ ఏదాది వర్షాలు కూడా తక్కువగా ఉండడంతో కర్నూలు పరిసర ప్రాంతాల్లో ఉన్న హంద్రీ, తుంగభద్ర నదుల్లో నీరు నిలిచి దోమలు అధికమయ్యాయి. నగరంలో దోమల బెదదపై అధికార యంత్రాంగానికి ఎన్నిసార్లు విన్నవించిన నరైన సమయంలో స్పందించకపోవని విమర్శలు వెళ్ళు వెతుతున్నాయి. ఈ నేపథ్యంలో నగరంలో దోమలు ఒక్కసారిగా విస్తరించి జనం బయటికి రావాలని భయపడే పరిస్థితులు నెలకొన్నాయి. నగరంలోని ప్రధాన రహదారులతోపాటులో దోమ కాటుకు గురై జనం విలవిలలాడిపోతున్నారు. ఒకసారిగా దోమల బెదద తీవ్రం కావడంతో నగరపాలక సంస్థ అధికారులు నివారణ చర్యలు ప్రారంభించారు. ఇందులో భాగంగా దోమల విస్తరణకు కారణంగా భావిస్తున్న నగరంలోని హంద్రీ తుంగభద్ర నదిలోని నీటిలో మొలిచిన గుర్రపు డెక్కల ఆకును తొలగించే కార్యక్రమాన్ని విస్తృతం చేశారు .నాటు పదవలను ఉపయోగించి నిలిచిన నీటిలో పెరిగిన గుర్రపు డెక్కల ఆకులను తొలగిస్తున్నారు. అలాగే దోమల అవాస ప్రాంతాలుగా గుర్తించిన ప్రాంతాల్లో నగరపాలక సంస్థ అధికారులు ఫాగింగ్ చేస్తూ దోమలను నివారించేందుకు ప్రయత్నం చేస్తున్నారు. దోమలను నివారించేందుకు నగరపాలక సంస్థ అధికారులు ఎంత ప్రయత్నం చేస్తున్నప్పటికీ దోమల బెదద అలాగే కొనసాగుతున్నందో జనం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నగరంలోని చాలా ప్రాంతాలలో దోమకాటుకు గురై ప్రజలు ఆస్పత్రులకు గురై అనుపత్రులకు పరిణామ్యతున్నారని ప్రచారం జరుగుతుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి దోమలు పెదతాను పూర్తిగా నివారించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

వైద్యరంగంలో ఎపి ఎంతో ముందుంది

వైఎస్సార్ హెల్త్ వర్సిటీ స్నాతకోత్సవంలో గవర్నర్
విద్యార్థులకు డిగ్రీలు అందచేసిన నజీర్

విజయవాడ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 06: ఇతర రాష్ట్రాలతో పోల్చితే వైద్య రంగంలో ఆంధ్రప్రదేశ్ ముందుందని రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ తెలిపారు. విజయవాడలో మంగళవారం నిర్వహించిన వైఎస్ఆర్ హెల్త్ యూనివర్సిటీ 26వ వార్షిక స్నాతకోత్సవానికి ఛాన్సలర్ హోదాలో అబ్దుల్ నజీర్ అధ్యక్షత వహించారు. డిగ్రీలు అందుకున్న విద్యార్థులకు, మెరిట్‌గా నిలిచిన విద్యార్థులను గవర్నర్ అభినందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. ఏపీ ప్రభుత్వం వైద్య విద్యకు పెద్ద పీట వేస్తోందన్నారు. దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోల్చితే వైద్య రంగంలో ఏపీ చాలా ముందు ఉందని కితాబిచ్చారు. ఇక, కోవిడ్ సమయంలో వైద్యులు కీలకంగా వ్యవహరించారన్నారు. కోవిడ్ మహమ్మారితో పోరాది ఎంతోమంది ప్రాణాలను కాపాడారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజారోగ్యానికి ప్రాధాన్యత ఇస్తున్నాయి న్నారు. అంధ్రప్రదేశ్‌లో 1,0132 విలేజ్ హెల్త్ క్లేర్ క్లినిక్ లు ఏర్పాటు చేశారు.. ఫ్యామిలీ డాక్టర్ విధానం ద్వారా ఇంటి వద్దకే వైద్యం అందిస్తున్నారని వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సర్కార్‌పై ప్రశంసలు కురిపించారు గవర్నర్ అబ్దుల్ నజీర్.. 1,0142 ప్రైమరీ హెల్త్ సెంటర్స్, 177 కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, 53 ఏరియా హాస్పిటల్స్, 12 జిల్లా అసుపత్రులు, 11 టీచింగ్ హాస్పిటల్స్, 15 స్పెషలిటీ హాస్పిటల్స్, 542 అర్బన్ హేల్‌నెస్‌ల ద్వారా వైద్య సేవలు అందుతున్నాయని వెల్లడించారు.. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారా 3,257 వైద్య సేవలు ఉచితంగా అందుతున్నాయని ప్రశంసించారు. ఆరోగ్యశ్రీ పరిమితి రూ.25 లక్షలకు పెంచారని పేర్కొన్నారు. ఇక, రాష్ట్రంలో ఏర్పాటు అవుతోన్న 17 కొత్త మెడికల్ కాలేజీల్లో 5 కాలేజీలు అందుబాటులోకి వచ్చాయని వెల్లడించారు.

ప్రభుత్వం కూలిపోతుందన్న విజయసాయి

హైదరాబాద్‌లో కేసు నమోదు

హైదరాబాద్ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 06: జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో ఏపీ ఎంపీ విజయసాయి రెడ్డిపై టీపీసీసీ అధికార ప్రతినిధి కాల్వ సుజాత ఫిర్యాదు చేశారు. తెలంగాణ ప్రభుత్వంపై రాజ్యసభలో విజయసాయిరెడ్డి చేసిన వ్యాఖ్యలకు గాను.. టీపీసీసీ నేత పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం 3 నెలల్లో కూలిపోతుందంటూ విజయసాయి వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. రాజ్యసభలో అన్‌స్టార్డ్‌లో ఏపీ ఎంపీ మాట్లాడిన విషయాలపై కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ కాల్వ సుజాత పోలీసులకు కంప్లైంట్ చేశారు. సుజాత మాట్లాడుతూ... బీఆర్ఎస్, వైసీపీ కలిసి తెలంగాణలో ప్రభుత్వాన్ని కూల్చేందుకు కుట్ర చేస్తున్నాయని ఆరోపించారు. ఏపీలో జరిగే ఎన్నికలకు బీఆర్ఎస్ ఫండింగ్ ఇస్తోందని.. ఇద్దరు మధ్య ఉన్న లోపాయకారి ఒప్పందం కారణంగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చే కుట్ర జరుగుతోందని తెలిపారు. తెలంగాణలో సుస్థిర పాలన ఉందని.. ప్రభుత్వాన్ని ఎవరూ కూల్చలేరన్నారు. కోట్లాది తెచుకున్న తెలంగాణలో విజయీ సాయి రెడ్డి లాంటి నాయకుల వాళ్లలు చెల్లుబాటు కావన్నారు. విజయీ సాయి రెడ్డి వాళ్లలపై సీబీఐతో విచారణ చేయాలని.. రాజ్యసభ చైర్మన్ చర్యలు తీసుకోవాలని సుజాత డిమాండ్ చేశారు.

డుమ్మా టీచర్లపై కఠిన చర్యలు: డిఇవో

జనగామ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 06: పాఠశాలకు సక్రమంగా రాని టీచర్లపై పూర్తిస్థాయి విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని జిల్లా విద్యాశాఖాధికారి హెచ్చరించారు. కొందరు విద్యారంగాన్ని భ్రష్టు పట్టించేలా వ్యవహరించడంపై అగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ అశయాన్ని అమలు చేయని వారిపై చర్యలు తప్పవని అయన హెచ్చరించారు. నమయపాలన పాటించి విద్యార్థులకు నాణ్యమైన చదువు చెప్పి వారి భవిష్యత్తు బంగారుబాట వేయాలని అయన సూచించారు. కొన్నిచోట్ల పాఠశాలకు రాకున్నా సంతకాలు చేసుకుంటూ వ్యవహారం నడిపిస్తున్నారని పలువురు డిఇవో దృష్టికి తీసుకుని వచ్చారు. పాఠశాలకు రాని వ్యవహారంపై పూర్తి విచారణ జరిపి శాఖ పరంగా చర్యలు తీసుకుంటామన్నారు. నర్సార్ పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న ఉపాధ్యాయులు అంకితభావంతో పని చేయాలే తప్పా ఇలా హేజరు రిజస్టర్‌లో సీఎల్ అని రాసుకుంటూ ఇష్టారాజ్యంగా విధులకు దుమ్మా కొట్టడం ఏమిటని అగ్రహం వ్యక్తం చేశారు.

వైసిపితో ప్రజల్లో పెరిగిన నమ్మకం : మంత్రి

అమరావతియదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 06: ఏపీ అసెంబ్లీలో గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగంలో విద్య, వైద్యం అంశాల గురించి ప్రస్తావించగానే టీడీపీ ఎమ్మెల్యేలు పారిపోయారని మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ అన్నారు. గతంలో రాజకీయ నాయకులమీద నమ్మకం ఉండేది కాదని... ఏపీలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాజ్యాంగంపై నమ్మకం వచ్చిందని తెలిపారు. అన్నివర్గాల సంక్షేమానికి అనుగుణంగా వైసీపీ మేనిఫెస్టోను సీఎం జగన్ అమలు చేస్తున్నారని తెలిపారు. ప్రజలకు మంచిచేస్తేనే తనకు ఓటు వేయాలి జగన్ అన్నారంటే.. ప్రజలపై అయనకు ఎంత చిత్తశుద్ధి ఉందో తెలుస్తుందన్నారు. జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏపీలో పేదరికం తగ్గిందని చెప్పారు. కొంత మంది నేతలు ధనదాహానికి అసత్యాలు చెబుతున్నారని మండిపడ్డారు. పేదవారికి మంచి చేసే వారిని ఓడిస్తానని ఆ నేతలు చెప్పడం సిగ్గుచేటని అన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ కనుదడని మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల్ అన్నారు.

పెరగనున్న గ్రూప్ వన్ పోస్టులు

హైదరాబాద్ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 06: తెలంగాణలో గ్రూప్-1 పోస్టులను పెంచేందుకు ప్రభుత్వం సానుకూలంగా ఉన్నట్లు తెలినింది. గతంలో 503 ఖాళీలకు అదనంగా మరో 70కి పైగా పోస్టులను చేర్చాలని ప్రభుత్వం భావిస్తోంది. దీంతో మొత్తం ఖాళీల సంఖ్య 600 వరకూ ఉండే అవకాశం ఉంది. ఈ ఏదాది చివరి వరకు మరో 130 పోస్టులు ఖాళీ అవుతాయని అధికారులు తేల్చారు. ఇప్పటికే అయా శాఖలు ఖాళీల వివరాలను అర్థికశాఖకు సమర్పించినట్లు సమాచారం. ఖాళీగా ఉన్న పోస్టులకు మాత్రమే భర్తీ ప్రక్రియ చేపట్టాలా? త్వరలో ఖాళీ అయ్యే పోస్టులకు కూడా నోటిఫికేషన్ ఇవ్వాలా? అనే అంశంపై కేబినెట్ భేటీలో నిర్ణయం తీసుకోనున్నారు. గతంలో గుర్తించిన 503 గ్రూప్ -1 పోస్టులకు అదనంగా ఇంకా ఏమైన ఖాళీలు ఏర్పడితే ఆ వివరాలు ఇవ్వాలని అన్ని శాఖలను ప్రభుత్వం అదేశించింది. ప్రస్తుతం ఖాళీగా ఉన్న పోస్టులు, ఏదాది చివరిలో ఖాళీ అయ్యే పోస్టుల వివరాలు విడివిడిగా ఇవ్వాలని సూచించింది. పెంపున పోస్టులను ఎలా భర్తీ చేయాలనే అంశంపై కేబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నారు. కొత్తగా నోటిఫికేషన్ ఇవ్వాలా? పాత నోటిఫికేషన్ కు కొనసాగింపుగా సప్లమెంటరీ నోటిఫికేషన్ ఇవ్వాలా? అనే అంశంపై మంత్రివర్గం సూమావేశం తరువాత క్లారిటీ రానుంది. అయితే గతంలో నిర్వహించిన పరీక్ష పేపర్ లీకవడంతో పరీక్షను రద్దు చేశారు. రెండోసారి నిర్వహించిన పరీక్షలో కొందరి బయోమెట్రిక్ హాజరు తీసుకోలేదని కేసు వేయడంతో హైకోర్టు పరీక్షను రద్దు చేసింది. హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ అప్పటి ప్రభుత్వం అదేశాల మేరకు సర్వీస్ కమిషన్ సుప్రీం కోర్టును వెళ్లింది. తుది తీర్పు పెండింగ్ లో ఉంది. అయితే ఆ కేసును విచారించి, తీర్పు వచ్చేసరికి సమయం పడుతుందని ప్రభుత్వం అంచనా వేస్తున్నది. కేసును వెనక్కి తీసుకుని కొత్తగా పరీక్ష నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. తెలంగాణ ఏర్పడిన తర్వాత తొలిసారిగా గతేదాది అక్టోబరు 16న తొలిసారి ప్రిలిమ్స్ నిర్వహించారు. తరువాత ప్రిలిమ్స్ ప్రశ్నపత్రాల లీకేజీ కుంభకోణం వెలుగుచూడటంతో కమిషన్ ఆ పరీక్షను రద్దు చేసింది. తరువాత మళ్లీ ఈ ఏదాది జూన్ 11న ప్రిలిమ్స్ నిర్వహించింది. టీఎస్‌పీఎస్సీ పీఠి నుంచి 1:50 నిష్పత్తిలో 25 వేల మందిని ఈ ఏదాది జనవరిలో మెయిన్స్‌కు ఎంపిక చేసింది. జూన్‌లో ప్రధాన పరీక్షలు నిర్వహించేందుకు షెడ్యూల్ వెలువరించింది. అనూహ్యంగా ప్రిలిమ్స్ ప్రశ్నపత్రాల లీకేజీ కుంభకోణం వెలుగచూడటంతో కమిషన్ ఆ పరీక్షను రద్దు చేసింది. తిరిగి జూన్ 11న ప్రిలిమ్స్ నిర్వహించగా 2,33,506 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ పరీక్షను కూడా కోర్టు రద్దు చేసింది. అయితే ఈ తీర్పును టీఎస్‌పీఎస్సీ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. అది విచారణకు వచ్చి తుది తీర్పు రావడానికి ఎంత సమయం పడుతుందో అని పరీక్ష రాసిన నిరుద్యోగులు అందోళనలో ఉన్నారు.గ్రూప్-1 పరీక్షపై ఎలా ముందుకు వెళ్లాలనే విషయమై కొత్తగా ఏర్పాటైన టీఎస్‌పీఎస్సీ బోర్డు, ప్రభుత్వం న్యాయ నిపుణుల సలహా తీసుకుంటున్నాయి. హైకోర్టు అదేశాల మేరకు పరీక్ష రద్దయేసి ముందుకెళ్లాలా? లేదా తీర్పు వచ్చే వరకు వేచి ఉండాలా? కొత్తగా గుర్తించే ఖాళీలతో తాజాగా మరో గ్రూప్-1 నోటిఫికేషన్ వేయదమా? లేదా పాత నోటిఫికేషన్‌కు అనుబంధంగా చేర్చదమా? అనే విషయమై నిర్ణయం వెలువడాల్సి ఉంది.2011లో ఇచ్చిన గ్రూప్-1 నోటిఫికేషన్‌పై న్యాయవివాదాలు తలెత్తడంతో తీవ్ర జాప్యం జరిగింది. ఆ నియామకాలు 2018లో పూర్తయ్యాయి. తాజాగా వివిధ విభాగాల్లోని అదనపు ఖాళీలు గుర్తించిన తర్వాత ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతిపాదనల వివరాలను టీఎస్‌పీఎస్సీ రోస్టర్ పాయింట్లు, రిజర్వేషన్లు, సర్టీస్ నిబంధనలు, విద్యార్హతలు అన్నీ పరిశీలించిన తర్వాతే నోటిఫికేషన్ ఇచ్చే విషయమై తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. మరోవైపు గ్రూప్-1 నుంచి కిందిస్థాయి వరకు కొత్తగా నోటిఫికేషన్లు ఇస్తే అయా ఖాళీల భర్తీకి ఎంత సమయం పడుతుంది? ప్రస్తుతం జారీ చేసిన వాటి నియామక ప్రక్రియ ఎంత వరకు వచ్చిందన్న విషయమై ఇప్పటికే నియామక సంస్థల నుంచి ప్రభుత్వం వివరాలు తీసుకుంది.

బద్వేలు యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 06: త్వరలో జరగబోయే బద్వేలు అసెంబ్లీ ఎన్నికలు తెలుగుదేశం పార్టీ వైకాపా పార్టీలకు అగ్ని పరీక్షగా మారబోతున్నాయి ఇదే విషయాన్ని రాజకీయ పరిశీలకులు విశ్లేషకులు గంట పదంగా బల్ల గుద్ది మరి మరి చెబుతున్నారు జరగబోయే అసెంబ్లీ ఎన్నికలు అశామాషి వ్యవహారం కాదని ప్రజల నాడీ పట్టుకొని బర్లోకి దిగితే తప్ప విజయం అంతా సులువు కాదని అంటున్నారు పార్టీ అధినేతలు క్షేత్రస్థాయిలో చేస్తున్న రహస్య సర్వే రెండు పార్టీలపై ప్రభావం చూప బోతుంది . ఎలాగైనా అధికారంలోకి రావాలని తెలుగుదేశం పార్టీ చాలా రోజులుగా సర్వశక్తులు ఒడ్డుతుంది అలాగే వైకాపా అధికారాన్ని నిలబెట్టుకునేందుకు అనేక ప్రయత్నాలు చేస్తుంది రెండు పార్టీల నాయకులు కార్యకర్తలు చాలా చురుకుగా ఉన్నారు ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఫుల్ జోష్ లో ఉన్నారు వైకాపా పార్టీ మాజీ ఎమ్మెల్యే వైకాపా ఎమ్మెల్సీ గోవింద్ రెడ్డి చెప్పిన వారికే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పార్టీ టికెట్ ఇస్తారనేది అందరికీ తెలిసిన విషయం గతంలో కూడా గోవింద్ రెడ్డి చెప్పిన వారికే వైకాపా బద్వేల్ అసెంబ్లీ అభ్యర్థిగా టికెట్ ఇచ్చారు టికెట్ ఇచ్చిన వారిని గోవింద్ రెడ్డి ముందుండి గెలిపించుకున్నారు గోవింద్ రెడ్డి రాజకీయ కోణం మరో విధంగా ఉంటుంది అభ్యర్థి గెలుపే ధ్యేయంగా ఆయన దూసుకు పోతుంటారు గోవిందరెడ్డి రాజకీయాలకు అతీతంగా మంచి పేరు ఉంది చిన్న పెద్ద అన్నా తేడా లేకుండా అందరిని గౌరవిస్తారు ఇది ఆయనకు ప్లస్ పాయింట్ ఇక తెలుగుదేశం పార్టీలో ఇప్పటికీ కొన్ని చీడ పురుగులు ఉన్నాయి ఆ చీడపురుగులు ఎవరి నీది అందరికీ తెలిసిన బహిరంగ రహస్యం ఆ చీడ పురుగులను పార్టీ ముఖ్య నాయకులు దూరం పెట్టలేక పోతున్నారు కనీసం పది ఓట్లు తెచ్చే శక్తి కూడా ఆ చీడపురుగులకు ఎంత మాత్రం లేదని చెప్పాలి ఇదే విషయాన్ని రాజకీయ పరిశీలకులు కూడా మరి మరి చెబుతున్నారు కేవలం కొందరి ఉపయోగాలు చూసే ఆ చీడపురుగులు తెలుగుదేశం పార్టీకి మొదటినుంచి చేటు తెస్తున్నాయి బద్వేల్ అసెంబ్లీ రిజర్వ్ అయిన తర్వాత తెలుగుదేశం పార్టీ ఏ ఒక్క ఎన్నికల్లో విజయం సాధించక పోవడానికి చాలావరకు ఆ చీడ పురుగులే కారణమని రాజకీయ పరిశీలకులు చెబుతున్నారుజరిగే ఎన్నికల్లో తిరిగి ఆ పరిస్థితి తెచ్చుకోకుండా తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు దృష్టి పెట్టవలసి ఉందిరస వత్తరంగా మారిన బద్వేలు నియోజకవర్గ రాజకీయం ఇప్పుడు నువ్వా నేనా అనే విధంగా ఉంది అసెంబ్లీ ఎన్నికలుసమీపిస్తుండడంతో ప్రధాన పార్టీలు నువ్వా నేనా అనే విధంగా పోరుకు సిద్ధమవుతున్నాయి అసెంబ్లీ ఎన్నికల పరిధిలో అభ్యర్థులు ఎంతమంది ఉన్నప్పటికీ ప్రధాన పోటీ మాత్రం తెలుగుదేశం వైకాపా మధ్యనే ఉంటుంది ఇది అందరికీ తెలిసిన నిజం ఎన్నికల్లో ఎలాగైనా విజయం సాధించాలని తెలుగుదేశం పార్టీ బాగా కష్టపడుతుంది పట్టు నిలుపుకేలెందుకు వైకాపా ప్రయత్నిస్తుంది బద్వేల్ అసెంబ్లీ రిజర్వు అయిన తర్వాత తెలుగుదేశం పార్టీ ఒక్కసారి కూడా విజ తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా నిలిపారు ఆయన మృతి చెందిన తర్వాత జరిగిన ఉప ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థిగా పోటీ చేసిన ఆయన కూతురు విజయమ్మ ఆ ఎన్నికల మాత్రం 19 వేల ఓట్లకు పైగా మెజార్టీతో విజయం సాధించారు ఆ తరువాత తెలుగుదేశం పార్టీకి విజయమంటూ దక్కలేదు 20 సంవత్సరాల క్రితం రాజకీయ ప్రవేశం చేసిన డిసి గోవింద్ రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు ఆ తరువాత బద్వేల్ అసెంబ్లీ రిజర్వు అయింది ప్రతి ఎన్నికల్లోనూ ప్రస్తుత వైకాపా ఎమ్మెల్సీ గోవింద్ రెడ్డి బలపరిచిన అభ్యర్థులే విజయం సాధిస్తూ వస్తున్నారు తాజాగా జరిగిన బద్వేలు ఉప ఎన్నికల్లో సైతం వైకాపా అభ్యర్థిగా పోటీ చేసిన డాక్టర్ సుధా భారీ మెజార్టీతో విజయం సాధించారు అమె విజయం వెనుక గోవింద్ రెడ్డి ఉన్నాడు అనే విషయం అందరికీ తెలుసు. త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లోతెలుగుదేశం పార్టీ తరపున పోరుమామిళ్ల ప్రాంతానికి చెందిన బొజ్జ రోశన్న పోటీ చేస్తున్నారు ఇప్పటికే ఆయనను తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా ప్రకటించింది ఇప్పటివరకు ఆయన పార్టీ ఇన్చార్జిగా ఉన్నారు టికెట్ దక్కించుకునేందుకు తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారు ఇప్పటికే మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ విజయమ్మ అమె కుమారుడు పార్టీ యువ నేత రితేష్ కుమార్ రెడ్డి పాటు మాజీ మున్సిపల్ చైర్మన్ పార్థసారథి మరికొందరు ముఖ్య నేతలు కలిసి వారి మద్దతు కోరినట్లు సమాచారం బద్వేలు పోరుమామిళ్ల కలసపాడు కాశి నాయన బి కోడూరు మండలాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఆయనకు పూర్తిగా మద్దతు ఉంది వచ్చే ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ ఉండడంతో ఎక్కడ లేని ఉత్సాహం ఏర్పడింది ప్రధాన పార్టీలైన తెలుగుదేశం వైకాపా టికెట్లు పొందేందుకు ఇప్పటికే పలువురు పోటీ పడుతున్నారు . ఈ విషయాన్ని రాజకీయ పరిశీలకులు తేల్చి చెబుతున్నారు మరో రెండు నెలల్లో అసెంబ్లీకి ఎన్నికలు వచ్చే తరుణం అసన్నమైంది ఎన్నికలసమయం దగ్గర పడుతుండడంతో బద్వేల్ అసెంబ్లీ రాజకీయాలు కాక రేపుతున్నాయి నువ్వా నేనా అన్న రీతిలో తెలుగుదేశం వైకాపా పార్టీలు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పరిశీలన చేస్తున్నారు ప్రధానంగా తెలుగుదేశం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మధ్య ప్రధాన పోటీ ఉంటుంది తెలుగుదేశం పార్టీకి ఆ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మాజీ ఎమ్మెల్యే ప్రస్తుత ఎమ్మెల్సీగోవింద్ రెడ్డి పెద్ద దిక్కుగా ఉంటూ పార్టీలను నడిపిస్తున్నారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పుట్టినప్పుడు నుండి ఎమ్మెల్సీ గోవింద్ రెడ్డి పెద్దదిక్కుగా ఆ పార్టీకి ఉన్నారు గోవింద్ రెడ్డి చెప్పిన వారికే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీ టికెట్ ఇస్తారనేది అందరికీ తెలిసిన బహిరంగ రహస్యం ఇక మాజీ ఎమ్మెల్యే విజయమ్మ తెలుగుదేశం పార్టీకి పెద్ద దిక్కుగా ఉన్నారు అమె తండ్రి దివంగత మంత్రి వీరారెడ్డి మృతి చెందిన తర్వాత అమె రాజకీయ రంగప్రవేశం చేశారు ఉప ఎన్నికల్లో పోటీ చేసి తెలుగుదేశం ఎమ్మెల్యేగా 19 వేలకు పైగా మెజార్టీతో విజయం సాధించారు ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో విజయమ్మ తెలుగుదేశం అభ్యర్థిగా పోటీ చేసి విజయం జయ రాములు వెంకటసుబ్బయ్య పోటీ చేసి విజయం సాధించారు ఆ తరువాత బద్వేలు ఉప ఎన్నికల్లో డాక్టర్ సుధా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి దాదాపు లక్ష ఓట్లకు పైగా మెజార్టీతో విజయం సాధించారు ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ పోటీ చేయలేదు ఇది కూడా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి బాగా కలిసి వచ్చింది త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బద్వేల్ లో తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేస్తామని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు ఎంతో ధీమాగా చెబుతున్నారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ వైపల్లాలు ప్రజల్లో ఆ పార్టీపై పెరుగుతున్న వ్యతిరేకత తెలుగుదేశం పార్టీపై పెరుగుతున్న ఆదరణ చంద్రబాబు నాయుడు పై ప్రజలకున్న విశ్వాసం తమ పార్టీ గెలుపుకు డోకా లేదని వారంటున్నారు అలాగే ఇటీవల బద్వేలు నియోజకవర్గంలో నారా లోకేష్ జరిపిన పాదయాత్ర పార్టీకి బాగా కలిసి వచ్చిందని వారు అంటున్నారు తెలుగుదేశం పార్టీ అధినాయకత్వం చేపట్టిన ప్రతి కార్యక్రమాన్ని బద్వేల్ నియోజకవర్గంలో విజయవంతం చేస్తున్నారు పార్టీ నాయకులు కార్యకర్తలు ఎంతో ఉత్సాహంగా ఈ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు కాగా వైకాపా పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై పూర్తి భరోసా పెట్టుకుంది రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు ఆ నాయకులు ఎంతో దిమాగా ఉన్నారు సంక్షేమ పథకాలే తమ పార్టీకి శ్రీరామరక్ష అని వారు అంటున్నారు బద్వేలు నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో వైకాపా పార్టీకి బలమైన నాయకులు కార్యకర్తలు ఉన్నారు ఈ విషయంలో ఏ మాత్రం అనుమానం అక్కర్లేదు కాగా బద్వేలు నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో ప్రభుత్వ భూముల కబ్జాలు అవినీతి పెరిగిపోయింది ఇది ఆ పార్టీకి పెద్ద మైనస్ గా మారుతుంది అని రాజకీయ పరిశీలకులు విశ్లేషకులు ఎంతో గట్టిగా చెబుతున్నారు ఈ గబ్బులోకి వైకాపా ఎమ్మెల్సీ ఆ పార్టీ పెద్ద దిక్కు గోవింద్ రెడ్డిని లాగి బదనాం చేస్తున్నారు నీతి నిజాయితీలకు మారుపేరు గోవింద్ రెడ్డి ఇది ఎవరు కూడా కాదనలేని సత్యం బద్వేలు నియోజవర్గంలో ఏడు మండలాల్లో వైకాపా నాయకులు కార్యకర్తలు ఎంత మేరకు భూముల కబ్జాలు చేసింది ఎంత సొమ్ము పోగేసింది నారా లోకేష్ వారి వివరాలతో చిట్టా విప్పారు అభివృద్ధి పనుల్లో ఎంత కమిషన్ దండుకునేది కూడా నారా లోకేష్ వివరించారు నారా లోకేష్ చేసిన ఆరోపణలు ఆ తర్వాత వైకాపా ఖండించినప్పటికీ ప్రజలు విశ్వసించడం లేదు ఇది కూడా ఆ పార్టీకి పెద్ద మైనస్ గా మారింది బద్వేల్ లో ఈసారి తప్పక విజయం సాధిస్తామని తెలుగుదేశం భరోసాగా ఉంది. ఇప్పుడు బద్వేలు వైకాపాలో ఎమ్మెల్సీ గోవింద్ రెడ్డి బందు వర్గంలోనే అసమ్మతి బయలుదేరింది వారం రోజుల క్రితం అసమ్మతి నాయకులంతా సమావేశమై ప్రస్తుత ఎమ్మెల్యే డాక్టర్ సుధా కు మరోసారి టికెట్ ఇస్తే మద్దతు ఇచ్చే ప్రసక్తి లేదని వారంతా పత్రికా ముఖంగా ప్రకటించారు అసమ్మతికి వైకాపా నాయకుడు విశ్వనాథ్ రెడ్డి నాయకత్వం వహిస్తున్నారు

ఒకే రోజు భూపేల్లి జ్యోతి ని వరించిన రెండు అవార్డులు

కమాన్ పూర్ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 06: కమాన్ పూర్ మండలం దాసరి పల్లెకు చెందిన భూపేల్లి జ్యోతి కి గోదావరిఖనిలో ప్రముఖ డాన్స్ మాస్టర్ పులిపాక దేవా ఆధ్వర్యంలో బిట్ బిట్ డాన్స్ అకాడమీ వారు నిర్వహించిన 2024 తెలంగాణ పురస్కారం అవార్డు వారి నుండి నాట్య మయూరి-2024 అవార్డు అందుకున్నరు.. వీరు తన చిన్ననాటనే ప్రముఖ పేరణి నృత్య కళాకారులు జక్క కృష్ణ దగ్గర నృత్యం నేర్చుకున్నారు ఎంతో మంది కి నృత్యం నేర్పి పలు కార్యక్రమాలు చేస్తు మన సాంప్రదాయన్ని మర్చి పోకుండా ఇప్పటికి నిత్త విద్యార్థిగా నృత్యం లో పలు అంశాలను నేర్చుకుంటునే కళలకి వయసుతో పని లేదని పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు.. వీరు ఇప్పటికే బెస్ట్ ప్రోగ్రేసివ్ ఉమెన్ నేషనల్ అవార్డ్ న్యూ ఢిల్లీ, బెస్ట్ ఐకాన్ అవార్డు మరియు ఇదే రోజున జూనియర్ చాంబర్ ఆఫ్ ఇంటర్నేషనల్ (జెసిఐ)వారినుండిఅవుట్ స్టాండింగ్ కమ్యూనిటీ డెవలప్మెంట్ అవార్డు అందుకున్నారు. బిట్ బిట్ డాన్స్ అకాడమీ వారి నుండి ప్రముఖ డాన్స్ మాస్టర్ ఆట మల్లేష్. జబర్దస్త్ వెంకి మంకి. నక్షత్ర ఇన్స్ అనిల్ యూట్యూబ్ వర్షిని చేతుల మీదుగా నాట్య మయూరి అవార్డు ను అందుకున్నరు. ప్రస్తుతం జ్యోతి కమాన్ పూర్ శ్రీ ఆది వరహా స్వామి ఆలయ డైరక్టర్ గా ఉన్నారు. ఒకే రోజున రెండు జిల్లాల్లో అవార్డులు పొందినందుకు చాలా సంతోషంగా ఉందని బాధ్యతను పెంచిందని వారు అన్నారు. పలువురు ప్రశంసిస్తు హర్షం వ్యక్తం చేసారు.

17 ఎంపి సీట్లు గెలవడమే బిజెపి లక్ష్యం

హైదరాబాద్ సీటుపైనా పాగా వేస్తాం
ఈసారి మా తడాఖా చూపిస్తాం
బిజెపి జాతీయ ప్రధానకార్యదర్శి బండి సంజయ్

కరీంనగర్ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 06: రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో హైదరాబాద్ సహా తెలంగాణలోని 17 ఎంపీ స్థానాలను సాధించడమే బీజేపీ లక్ష్యమని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ జోస్యం చెప్పారు. హైదరాబాద్ తమ జాగీరని ఎంఐఎం భావిస్తోందని, పాతబస్తీలోని హిందువులంతా ఓటు బ్యాంకుగా మారి బీజేపీని గెలిపించబోతున్నారని చెప్పారు. కరీంనగర్ లోని 48వ డివిజన్ లోని బ్రాహ్మణవాడలో 20 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. అనంతరం 58వ డివిజన్ లో ఎంపీ లాడ్స్ నిధులకు సంబంధించి రూ.10 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో హైదరాబాద్ సహా తెలంగాణలోని 17 ఎంపీ స్థానాలను కైవసం చేసుకోవడమే బీజేపీ లక్ష్యంగా పనిచేస్తోంది. ఇప్పటి వరకు హైదరాబాద్ ఎంఐఎం జాగీరని భావించారు. కానీ పాతబస్తీలోనూ హిందువులంతా ఓటుబ్యాంకుగా మారబోతున్నరు. హైదరాబాద్ పై కాషాయ జెండాను ఎగరేయబోతున్నామన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో హైదరాబాద్ సహా రాష్ట్రంలో లక్షలాది భోగస్ ఓట్లున్నట్లు ఆధారాలు సేకరించాం. అట్లాగే పెద్ద ఎత్తున ఓట్లు కూడా గల్లంతయ్యాయి. ఓటర్లను సుదూర ప్రాంతాల్లోని పోలింగ్ బూత్ లకు కేటాయించడంతో ఓటింగ్ శాతం కూడా తగ్గింది. వీటికి సంబంధించి బీజేపీ నేతలు మర్రి శశిధర్ రెడ్డి, అంటోనీరెడ్డి అధ్వర్యంలో పార్టీ బృందం అన్ని ఆధారాలతోసహా ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది. దీనికితోడు కొత్త ఓటర్లను నమోదు చేయిస్తున్నాం. రాష్ట్రంలోని ప్రజలంతా పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి ఓటేస్తామని అసెంబ్లీ ఎన్నికలకు ముందే ఒక నిర్ణయానికి వచ్చారు. అన్ని సర్వేలు, జాతీయ మీడియా సంస్థలు సైతం బీజేపీ తెలంగాణలో అత్యధిక సీట్లను గెలవబోతోందని నివేదికలు కూడా ఇచ్చాయని బండి సంజయ్ స్పష్టం చేశారు. అయోధ్య దర్శనానికి వెళ్లే భక్తుల కోసం రైల్వే శాఖ ప్రత్యేకంగా రైళ్లను ప్రకటించింది. బీజేపీకి సంబంధం లేదు. భక్తులు అయోధ్య వెళ్లి ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతోనే రైలు ప్రయాణంసహా అన్ని రకాల వసతి సౌకర్యాలను కల్పిస్తూ భక్తులను ఒక్కో పార్లమెంట్ సెగ్మెంట్ నుండి రైళ్లను ప్రత్యేకంగా వేసింది. గావ్ ఛలో అభియాన్ లో భాగంగా ప్రతి నాయకుడు ఒక్కో గ్రామానికి వెళ్లి ప్లలె నిద్ర చేయాలి. నగరాల్లో బస్తీ నిద్ర చేయాలి. 24 గంటలపాటు ఆ గ్రామంలో, బస్తీలో ఉండి ప్రజలతో, కార్యకర్తలతో మమేకం కావాలి. చారిత్రాక కట్టడాలుంటే సందర్శించాలి. కొత్త ఓటర్లుంటే వారితో మమేమకం కావాలి. అందులో భాగంగా హుజూరాబాద్ లోని రంగాపూర్ గ్రామంలో రాత్రి బస చేయబోతున్నట్లు వెల్లడించారు. కాంగ్రెస్ లో చేరికలపై,ఏ రాజకీయ పార్టీ అయినా వారి మనుగడ చూసుకుంటుంది. కానీ ప్రజలు మాత్రం బీజేపీనే ఆదరిస్తున్నారు. ఎందుకంటే ఈ దేశానికి దశ దిశ చూపబోయే నాయకుడు నరేంద్రమోదీ మాత్రమేనని విశ్వసిస్తున్నారు. రాజకీయ పార్టీల నేతల భవిష్యత్తు బాగుండాలంటే వారంతా బీజేపీలో చేరడం ఉత్తమమని సలహా ఇచ్చారు.

ఎస్సీ వర్గీకరణపై కాంగ్రెస్ కట్టుబడి ఉంది మంత్రి దామోదర రాజనర్సింహ వెల్లడి

హైదరాబాద్ : ఎస్సీ వర్గీకరణపై కాంగ్రెస్ కట్టుబడి ఉందని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. సామాజిక న్యాయం, ఎస్సీ వర్గీకరణ, సబ్ ప్లాన్ వంటి అంశాలపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. ఎస్సీ వర్గీకరణకు సంబంధించిన వాదనలను సుప్రీంకోర్టులో ఏడుగురు సభ్యులతో కూడిన ధర్మాసనం వింటోందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వపక్షాన సీనియర్ న్యాయవాది వివేక్‌ను నియమించామని దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు.వివేక్ పాజిటివ్ వాదనలు వినిపిస్తున్నట్టు తెలిపారు. ముఖ్యమంత్రికి దళిత జాతి తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. తొమ్మిదిన్నరేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం దళిత, ఆదివాసీలు అస్తిత్వం కోల్పోయేలా వ్యవహరించిందన్నారు. గద్దర్, అందెశ్రీ లాంటి గాయకులను బీఆర్ఎస్ విస్మరించినా కూడా కాంగ్రెస్ ప్రభుత్వం వారికి సరైన గుర్తింపు ఇచ్చిందన్నారు. సుప్రీంకోర్టుపై సంపూర్ణమైన విశ్వసం ఉందన్నారు. ఎవరికి వ్యతిరేకంగా వర్గీకరణ చెయ్యాలని అడగడం లేదన్నారు. ఎవరి వాటా వారికి దక్కలనే దీని ఉద్దేశ్యమని దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు.

ఎంపీ వద్దు... ఎమ్మెల్యే ముద్దు

అనంతపురం యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 06: అధికార పార్టీలో టికెట్ల ప్రకటనతో అసంతృప్తులు బయటపడుతుంటే.. ప్రతిపక్ష టీడీపీలో ఇంకా అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ దశలోనే.. అసంతృప్తి రాజుకుంటోంది. అభ్యర్థుల ఎంపిక, టికెట్ల కేటాయింపుపై పార్టీ ఎలాంటి ప్రకటన చేయకున్నా.. మీడియాలో జరుగుతున్న ప్రచారంతోనే తీవ్రంగా రియాక్ట్ అవుతున్నారు నేతలు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో రెండు ఎంపీ సీట్లకు అభ్యర్థులు ఖరారయ్యారంటూ జరుగుతున్న ప్రచారంపై ఆ ఇద్దరు నేతలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ఉమ్మడి అనంతపురం జిల్లాలో రెండు ఎంపీ సీట్లు ఉన్నాయి. ఇందులో ఒకటి అనంతపురం కాగా, మరొకటి హిందూపురం.. ఈ రెండు సీట్ల నుంచి ఇద్దరు బీసీ నేతలను పోటీకి పెట్టాలని తెలుగుదేశం పార్టీ భావిస్తోంది. గత ఎన్నికల్లో అనంతపురం నుంచి పోటీచేసిన జేసీ దివాకర్‌రెడ్డి కుమారుడు పవన్‌కుమార్ రెడ్డికి ఇదే విషయం తేల్చిచెప్పింది అధిష్టానం. దీంతో బీసీ నేతలను బరిలోకి దింపడం పక్కా అన్న విషయం తేలిపోయింది. అయితే పార్టీ పరిశీలనలో బీసీ నేతలు అయిన కాల్వ శ్రీనివాసులు, బీకే పార్థసారథి పేర్లు ఉన్నట్లు కొన్నిరోజులుగా ప్రచారం జరుగుతుండటంతో.. ఆ ఇద్దరు నేతలు అసంతృప్తి చెందుతున్నారని చెబుతున్నారు.అనంతపురం పార్లమెంట్‌కు కాల్వ శ్రీనివాసులు, హిందూపురం లోక్‌సభ అభ్యర్థిగా బీకే పార్థసారథిని నిలుపుతున్నారని ప్రచారం జరుగుతోంది. కాల్వ శ్రీనివాసులు బోయ సామాజిక వర్గం నేత కాగా, బీకే పార్థసారథి కురబ సామాజికవర్గానికి చెందిన వారు. ఈ ఇద్దరినీ పార్లమెంట్ బరిలో నిలిపితే బీసీలకు సముచిత ప్రాధాన్యం ఇచ్చినట్లు అవుతుందని టీడీపీ ఆలోచిస్తుందని చెబుతున్నారు. అయితే కాల్వ శ్రీనివాసులు ఈ ప్రచారాన్ని కొట్టిపడేస్తున్నారు. గతంలో రాయదుర్గం ఎమ్మెల్యేగా పనిచేసిన కాల్వ శ్రీనివాసులు.. మళ్లీ అదేసీటును అశిస్తున్నారు. అధిష్టానం కూడా తనకు రాయదుర్గం సీటు ఇస్తానని హామీ ఇచ్చిందని ఆయన చెబుతుండటంతో అనంతపురం పార్లమెంట్ అభ్యర్థిపై ఉత్కంఠ ఏర్పడుతోంది.అయితే తాను రాయదుర్గం ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని కాల్వ శ్రీనివాసులు చెబుతుండటం పార్టీ ధిక్కారస్వరంగా ఆయన వ్యతిరేక వర్గం ప్రచారం చేస్తోంది. కాల్వ శ్రీనివాసులు అశిస్తున్న రాయదుర్గం అసెంబ్లీకి సీనియర్ నేత దీపక్‌రెడ్డి పేరుతోపాటు పూల నాగరాజు అనే నేత పేరు పరిశీలిస్తున్నారంటున్నారు. ఎంపీగా పోటీకి కాల్వ విముఖత ప్రదర్శిస్తే.. రాయదుర్గం సీటుకు తీవ్ర పోటీ ఉన్నట్లే భావిస్తున్నారు.ఇక హిందుపురం లోక్‌సభ టీడీపీ అభ్యర్థిగా ప్రచారం జరుగుతున్న బీకే పార్థసారథి కూడా విముఖంగా ఉన్నారంటున్నారు. ప్రస్తుతం హిందూపురం పార్లమెంట్ పార్టీ అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్న పార్థసారథి పెనుగొండ అసెంబ్లీ సీటును అశిస్తున్నారు. ఇదే సీటును కురబ సామాజికవర్గానికి చెందిన మహిళా నేత సవిత అశిస్తున్నారు. వైసీపీ కూడా ఈ నియోజకవర్గం నుంచి మహిళా నేత, మంత్రి ఉషశ్రీ చరణ్‌ను రంగంలోకి దింపుతోంది. కురబ సామాజిక వర్గానికి చెందిన మంత్రి ఉషశ్రీపై అదే సామాజికవర్గానికి చెందిన నేతను పోటీకి పెట్టాలని టీడీపీ ఆలోచిస్తోంది. అయితే తాను కురబ సామాజికవర్గానికి చెందిన నేతను కనుక తనకే చాన్స్ ఇవ్వాలని.. తనకు పార్లమెంట్‌కు పోటీచేసే ఆలోచన లేదని పార్థసారథి చెబుతుండటంతో అధిష్టానంపై ఒత్తిడి పెరుగుతోంది. జిల్లాలో కీలకమైన ఇద్దరు బీసీ నేతలు పార్లమెంట్‌కు వెళ్లేందుకు ఆసక్తి చూపకపోవడంతో టీడీపీ తర్జనభర్జన పడుతోందని అంటున్నారు. ఒకటి రెండు రోజుల్లో టీడీపీ-జనసేన పార్లమెంట్ అభ్యర్థుల ఉమ్మడి ప్రకటన వెలువడే అవకాశం ఉన్నందున.. అంతవరకు ఈ రెండు సీట్లపై ఉత్కంఠ కొనసాగే పరిస్థితి కనిపిస్తోంది.

గంటా రాజీనామాకు ఆమోదం అసెంబ్లీలో ప్రకటించిన స్పీకర్

అమరావతి : టీడీపీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు రాజీనామాను ఆమోదించినట్టు అసెంబ్లీ వేదికగా స్పీకర్ తమ్మినేని సీతారాం ప్రకటించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ 2021 ఫిబ్రవరి 6న ఎమ్మెల్యే పదవికి గంటా రాజీనామా చేశారు. అయితే, ఆ రాజీనామాపై ఇంతకాలం ఎలాంటి చర్యలు తీసుకోని స్పీకర్? రెండు వారాల క్రితం ఆమోదించారు. తన రాజీనామాను ఆమోదించిన రోజు గంటా శ్రీనివాసరావు స్పందిస్తూ.. పవిత్రమైన ఆశయం కోసం తాను రాజీనామా చేశానని చెప్పారు. రాజీనామా తర్వాత స్పీకర్‌ను వ్యక్తిగతంగా పలు మార్లు కలిసి రాజీనామాను ఆమోదించాలని కోరినప్పటికీ? ఆయన ఆమోదించలేదని తెలిపారు. తన రాజీనామా లేఖను కోల్డ్ స్టోరేజ్ లో ఉంచిన స్పీకర్? ఇప్పుడు కుట్ర కోణంతో తనను అడగకుండానే ఆమోదించారని మండిపడ్డారు. రాజ్యసభ ఎన్నికల నేపథ్యంలో రాజీనామాను ఆమోదించారని దుయ్యబట్టారు. తన రాజీనామాను ఆమోదించడంపై న్యాయ పోరాటం చేస్తానని చెప్పారు.

50 100 వివిధ ఆహార పదార్థాలు మరియు 20 రకాల ఇజీఎవఐ ను కళాశాల విద్యార్థులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రారంభానికి ముఖ్యఅతిథిగా నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే శ్రీ కూచుకుల్ల రాజేష్ రెడ్డి గారు పాల్గొని వివిధ రుచులను ఆస్వాదించి విద్యార్థులను అభినందించారు . ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ మధుసూదన్ శర్మ గారు కళాశాల సమస్యలను కూచుకుల్ల రాజేష్ రెడ్డి గారికి విన్నవించగ కచ్చితంగా విద్యాభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని హామీ ఇస్తూ ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులలో సృజనాత్మకత శక్తి మరియు బిజినెస్ డెవలప్మెంట్ స్కిల్స్ వెలికి తీస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి గారు దొడ్ల ఈశ్వర్ రెడ్డి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ;జక్క రాజుకుమార్ రెడ్డి,తీగల సునేంద్ర వివిధ వార్డుల కౌన్సిలర్లు పుర ప్రముఖులు పత్రిక విలేకరులు వివిధ కళాశాలల అధ్యాపక బృందం మరియు కళాశాల అధ్యాపక బృందం మరియు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేశారు.

పెడుతున్నారు. సహజంగా షర్మిల అధికారంలోకి వచ్చే అవకాశం లేదు కాబట్టి పచ్చ మీడియా ఆమెకు విపరీతమైన హైప్ ఇస్తోంది. ఆమె అధికారంలోకి వస్తుంది అనే అంచనాలు ఉంటే కచ్చితంగా పచ్చ మీడియా వ్యక్తిత్వ హననానికి వెనుకాడదు. ఎందుకంటే గతంలో షర్మిల తన అన్నకు అనుకూలంగా ఉన్నప్పుడు పచ్చ మీడియా ఎలాంటి రాతలు రాసిందో మనం చూశాం. సరే వారి కుటుంబంలో ఏం జరిగిందో తెలియదు గానీ.. ప్రస్తుతానికైతే జగన్, షర్మిల మధ్య విభేదాలయితే ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే ఆమె అతనిపై విమర్శలు చేస్తున్నారు. కొన్నిసార్లు లైన్ కూడా తప్పుతున్నారు.ఇక ఏపీ అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం షర్మిలకు పచ్చ మీడియా విపరీతమైన కవరేజ్ ఇస్తోంది. ఇది సహజంగానే వైసిపి సోషల్ మీడియాకు నచ్చడం లేదు. అందుకే షర్మిలపై వైసీపీ సోషల్ మీడియా వారియర్లు విమర్శలు చేస్తున్నారు. అయితే దీనిని ఆపేయాలని జగన్ నుంచి ఎటువంటి ఆదేశాలు రాకపోవడంతో వారు మరింత రెచ్చిపోతున్నారు.. సరే ఈ సంగతి పక్కన పెడితే ఇప్పుడు ఏపీలో షర్మిలకు అనలైన పరీక్ష

తగ్గితే మాత్రం ఆలోచించుకోవాల్సిన అవసరం ఉంటుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఒకవేళ జగన్ మోహన్ రెడ్డికి, చంద్రబాబు నాయుడుకు, పవన్ కళ్యాణ్ కు, లోకేష్ కు వచ్చినట్టు జనం వస్తే మాత్రం కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ అక్కడ పునరుజ్జీవం పొందుతున్నట్టుగా అర్థం చేసుకోవాలని వారు చెబుతున్నారు. అయితే గత కొన్ని సంవత్సరాలుగా పార్టీల సభలకు జన సమీకరణ అనేది చెల్లించే డబ్బులు మీదే ఆధారపడి ఉంటున్నది. అలాంటప్పుడు షర్మిల తన సభలకు భారీగా డబ్బు ఖర్చు చేస్తే.. జనం బాగా వస్తే. అప్పుడు పరిస్థితి ఏంటనే ప్రశ్న కూడా ఉదయిస్తోంది. అయితే ఏపీలో జగన్ అధికారంలో ఉన్న నేపథ్యంలో ఆ స్థాయిలో జన సమీకరణ సాధ్యమా అనే ప్రశ్న కూడా తలెత్తుతోంది. ఈ నేపథ్యంలో షర్మిల అసలు సిసలైన పరీక్ష రేపటి నుంచి ఎదుర్కోబోతున్నారు. మరి ఇందులో నెగ్గుతారా? లేదా? అనేది తేలాల్సి ఉంది.

పార్లమెంట్ సీట్ల కోసం తెరపైకి ఫ్యామిలీలు

ఖమ్మం, నల్గొండ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 06: పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తుండటంతో కాంగ్రెస్ పార్టీలో రాజకీయాలు మరింత వేడెక్కుతున్నాయి. ఎంపీ సీట్ల కోసం పలు కుటుంబాలు పోటీ పడుతుండటం.. కొందరు ఆశావహులు ఆయా సీట్లను ఆశిస్తుండటం పార్టీలో చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికే రాజకీయాలలో ఉన్న ఆ నేతలకు తమ బంధువర్గం నుంచి కొత్తతరం నేతలను రంగంలోకి దింపే ప్రయత్నం చేస్తున్నారు.. ఓకటి రెండు కుటుంబాల నుంచి నేతలు దరఖాస్తు చేయడంతో మిగతా నేతలు కూడా తమవారికి టికెట్ ఇవ్వాలని పట్టు బడుతున్నారు.. ఈ లిస్ట్‌లో కొత్త నేతలతో పాటు తలపండిన నేతలు కూడా ఉన్నారు.ఖమ్మం ఎంపీ టిక్కెట్ కోసం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సతీమణి నందిని దరఖాస్తు చేసుకున్నారు. తనకే టిక్కెట్ వస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఇక మరో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తమ్ముడు ప్రసాద్ రెడ్డి కూడా ఖమ్మం ఎంపీ టిక్కెట్ కోసం దరఖాస్తు చేసారు. ఇలా ఇద్దరు మంత్రుల కుటుంబాల నుంచి ఓకే టిక్కెట్ కోసం పోటీ పడుతుండటం పార్టీలో చర్చనీయాంశంగా మారింది. మరో నేత జానారెడ్డి కుమారుడు రణవీర్ రెడ్డి కూడా నల్లగొండ ఎంపీ టిక్కెట్ కోసం దరఖాస్తు చేసారు. జానారెడ్డి రెండో కుమారుడు నాగార్జున సాగర్ ఎమ్మెల్యేగా ఉన్నారు.. కాగా ఇదే టిక్కెట్‌ను కోమటిరెడ్డి ఫ్యామిలీ కూడా అడుగుతుందట.. టిక్కెట్‌కు ఓకే చెప్తే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సతీమణి లేదంటే తమ కుటుంబం నుంచే మరోనేతను దింపుతామని చెప్తున్నారని పార్టీలో చర్చ జరుగుతోంది. కోమటిరెడ్డి కుటుంబం నుంచి వెంకట్‌రెడ్డి మంత్రిగా.. రాజగోపాల్ రెడ్డి ఎమ్మెల్యేగా ప్రస్తుతం ఉన్నారు. ఇక మరోనేత భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కూతురు కీర్తిరెడ్డి కూడా భువనగిరి ఎంపీ టిక్కెట్ ఆశిస్తున్నారు.. ఇప్పటికే గాంధీ భవన్‌లో దరఖాస్తు చేసుకున్న కీర్తి రెడ్డి టిక్కెట్‌పై ఆశలు పెట్టుకున్నారు. మల్కాజ్‌గిరి టిక్కెట్ కోసం మైనంపల్లి హన్మంతరావు దరఖాస్తు చేసుకోగా మైనంపల్లి కొడుకు ప్రస్తుతం మెదక్ ఎమ్మెల్యేగా ఉన్నారు. నాగర్ కర్నూలు ఎంపీ టిక్కెట్ కోసం మల్లు రవి దరఖాస్తు చేసుకున్నారు. మల్లు రవి బ్రదరే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. సికింద్రాబాద్ టిక్కెట్ కోసం అనీల్ యాదవ్ దరఖాస్తు చేసుకున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో అనీల్ తండ్రి అంజన్ ముషీరాబాద్ నుంచి పోటీ చేసి ఓడిపోయారు. మరోమంత్రి దామోదర రాజనర్సింహ కూతురు త్రిష మెదక్ టికెట్ ఆశిస్తుండగా.. జగ్గారెడ్డి కూతురు జయారెడ్డి కూడా ఆ టిక్కెట్‌నే ఆశిస్తున్నారని సమాచారం.. అయితే, ఈ ఇద్దరు నేతలు దరఖాస్తు చేయలేదు.. కానీ టిక్కెట్ మాత్రం అడుగుతున్నారని గాంధీ భవన్ వర్గాల్లో చర్చ జరుగుతోంది.అయితే కేసీఆర్‌ను కుటుంబ పాలన అని విమర్శించిన కాంగ్రెస్ ఇప్పుడు అదే కుటుంబపాలన దిశగా వెళ్తుందా.. అనే అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు ఆ పార్టీ నేతలు. ప్రస్తుతం పార్టీలో పదవులు అనుభవిస్తున్న నేతలే.. వారి కుటుంబసభ్యుల కోసం టిక్కెట్లు అడగడం అనేక విమర్శలకు దారితీస్తోంది.. అయితే, అధిష్టానం నిర్ణయం ఎలా ఉంటుందనేది ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.

గద్దర్ మా వాడే...

క్రెడిట్ పాట్లలో గులాబీ దళం

అదిలాబాద్ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 06: ప్రజా యుద్ధనౌక గద్దర్‌ను గుర్తిస్తూ ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ఆయనకు సంగారెడ్డి జిల్లాలోని తెల్లాపూర్‌లో విగ్రహ ఏర్పాటుకు భూమి కేటాయించిన సంగతి తెలిసిందే. మరోవైపు సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా నంది అవార్డులకు గద్దర్ పేరు పెడుతామని ప్రకటించారు. ఈ క్రమంలోనే గద్దర్ వ్యవహారంలో కాంగ్రెస్ పార్టీ క్రెడిట్ తీసుకుంటుందని బీఆర్ఎస్ పార్టీ భావిస్తోంది. దీంతో గద్దర్ మా వాడే అంటూ క్రెడిట్ పాలిటిక్స్‌కు తెరలేపినట్లు కన్పిస్తుంది.గద్దర్ చనిపోక ముందు గత సీఎం కేసీఆర్‌ను కలిసేందకు రెండు సార్లు ప్రయత్నించారని, అయిన కేసీఆర్ పర్మిషన్ ఇవ్వకుండా 3 గంటలు ప్రగతి భవన్ గేటు ముందు ఎండలోనే కూర్చోబెట్టి అవమానించారని ఆరోపణలు వచ్చాయి. మరోవైపు గద్దర్‌కు కాంగ్రెస్ పార్టీ అప్పటి నుంచి సన్నిహితంగానే ఉంది. గద్దర్ చనిపోయినప్పుడు సీఎం రేవంత్ రెడ్డి గద్దర్ కుటుంబానికి అండగా నిలిచారు. అప్పటి ప్రభుత్వం సైతం గద్దర్ అంత్యక్రియలు అధికార లాంఛనాలతో జరిపింది. అసెంబ్లీ ఎన్నికల్లో సైతం గద్దర్ కూతురుకు టీ కాంగ్రెస్ టికెట్ కూడా కేటాయించింది.ప్రగతి భవన్ ముందు ఎండలో కూర్చోబెట్టి ఘటన ఆరోపణలు.. ఆ మచ్చను తొలగించుకునేందుకు తాజాగా బీఆర్ఎస్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే మాజీ సీఎం కేసీఆర్ గద్దర్ మంచి మిత్రులని కేసీఆర్ మొదటిసారిగా సీఎం అయినప్పటి వీడియోలను బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పోస్ట్ చేశాయి. ఆ వీడియోలో గద్దర్, కేసీఆర్ పక్కనే కూర్చుని మీడియాతో మాట్లాడుతున్న సందర్భం. ఇది వారి స్నేహం అంటూ పార్టీ శ్రేణులు ప్రచారం చేస్తున్నాయి.ఇటీవల బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఓ ప్రముఖ చానల్‌లో గద్దర్ గురించి మాట్లాడారు. 'గద్దర్ అన్నను ఎవరు మిస్ గైడ్ చేశారో.. గద్దర్ అన్న కేసీఆర్‌ను కాలవాలనుకుంటే వందకు వంద శాతం ప్రగతి భవన్ ద్వారాలు తెరిచే ఉంటాయి. ప్రగతి భవన్‌కు ముందు ఆయన కుర్చున్నారనేది కేసీఆర్‌ను బద్నాం చేయడానికే. దళిత బంధు కార్యక్రమం సమయంలో గద్దర్ చేత ప్రారంభించాలని అప్పటి మంత్రి కొప్పుల ఈశ్వర్‌ని కేసీఆర్ పంపితే గద్దర్ రాలేదు. నా దగ్గర ఆ ఫోటోలు ఉన్నాయి' అని రసమయి వ్యాఖ్యలు చేశారు. అయితే గద్దర్ వ్యవహారంలో కాంగ్రెస్‌కు ఉన్న పాజిటీవ్‌ను బీఆర్ఎస్ తమవైపు తిప్పుకునే ప్రయత్నాలకు బీఆర్ఎస్ ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది.

కులగణన తరవాతే స్థానిక ఎన్నికలు

బిసిలకు 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే ఎమ్మెల్సీ కవిత డిమాండ్

హైదరాబాద్ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 06: రాష్ట్రంలో కులగణన చేపట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని భారత జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో బీసీ డిక్లరేషన్‌లో ప్రకటించిన మేరకు 6 నెలల్లో కులగణన చేపట్టడానికి తక్షణమే పక్రియ ప్రారంభించాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను ఆగమాగం నిర్వహించాలనుకుంటే ఊరుకోబోమని అమె హెచ్చరించారు. మంగళవారం వరంగల్ లో బీసీ హక్కుల సాధన కోసం భారత జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ సంయుక్తంగా నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఎమ్మెల్సీ కవిత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ.. బిహార్ లో కులగణన చేసినా కోర్టుల్లో ఇబ్బందులు ఎదురయ్యాయని, కర్నాటకలో కాంగ్రెస్ పార్టీ కులగణన చేస్తామని హామీ ఇచ్చి చేయలేదని గుర్తు చేశారు. ఈ పరిస్థితుల్లో తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం దీనిపై స్పష్టమైన కార్యాచరణను ప్రకటించాలని, అధికారంలోకి వచ్చి రెండు నెలలు గడిచినా ముందడుగు వేయలేదని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే కొత్తగా దాదాపు 24 వేల మంది బీసీలు ఎంపీటీసీలు, సర్పంచ్ లు, కౌన్సిలర్లు, కార్పోరేటర్లు, జడ్పీటీసీలు అవుతాయని కాంగ్రెస్ పార్టీ చెప్పిందని గుర్తు చేశారు. ఈ రీత్యా పరిపాలనలో బీసీ భాగస్వామ్యం ఉండాలంటే తక్షణమే జనగణన పక్రియను ప్రారంభించాలని పునరుద్ఘాటించారు. అలాగే, బీసీల సంక్షేమ కోసం ప్రతి ఏటా రూ. 20 వేల కోట్లు బ్జడెట్ కేటాయిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, కాబట్టి ఈ 2024-25 బ్జడెట్ లో ప్రభుత్వం రూ. 20 వేల కోట్లు కేటాయించాలని అన్నారు. ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ సబ్ ఎ+-లాన్ కి చట్టబద్ధత కల్పించాలని, ఎంబీసీల కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, జనగామా జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జిల్లాగా నామకరణం చేయాలని అన్నారు. అంతేకాకుండా, అసెంబ్లీ ఆవరణలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, దీనిపై ఏప్రిల్ 11 లోపు ప్రభుత్వం సానుకూల ప్రకటన చేయాలని కవిత డిమాండ్ చేశారు.

అక్రమ సబంధం పెట్టుకున్న మహిళపై దాడి

విజయవాడ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 06: ఎన్టీఆర్ జిల్లా కొండపల్లిలో ఓ మహిళ, వ్యక్తి మధ్య ఉన్న అక్రమసంబంధం ఘటన కారణంగా అమెపై దాడి చేశారు. ఈ ఘటనలో అమె తీవ్రంగా గాయపడింది. ఈవిషయం అలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే.. విజయవాడ సింగినగర్‌కు చెందిన మహిళ భర్తకు దూరంగా కొండపల్లిలో నివాసము ఉంటోంది. అదే సింగినగర్‌కు చెందిన వ్యక్తి సత్యనారాయణ ఆ మహిళలతో పరిచయం పెంచుకున్నాడు. ఆ పరిచయం కాస్త అక్రమ సంబంధంగా మారింది. సత్యనారాయణ ఆ మహిళ దగ్గరికి రావడం తెలుసుకున్న ఆయన భార్య పిల్లలు సత్యనారాయణను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని మహిళపై దాడి చేశారు. ఈ ఘటనలో అమె తీవ్రంగా గాయపడింది. స్థానికులు ఇచ్చిన సమాచారంతో ఇబ్రహీంపట్నం పోలీసులు సంఘటన ప్రదేశానికి చేరుకుని గాయపడిన మహిళను ఆస్పత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

దళిత బంధు స్కీమును యధావిధిగా కొనసాగించాలి

-దళిత బంధు సాధన కమిటీ నాయకులు

మంథని యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 06: గత ప్రభుత్వం దళితుల అభ్యున్నతి కోసం దళిత బంధు స్కీమును తీసుకువచ్చారని కొంతమందికి ఇచ్చిన తరువాత ఎలక్షన్ కోడ్ రావడం వల్ల దళిత బంధు స్కీమును అప్పటి ప్రభుత్వం అపివేసిందని ఇప్పుడు ఏర్పడినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ దళిత బంధు స్కీమును యధావిధిగా కొనసాగించి మా దళిత కుటుంబాల అభ్యున్నతికి పాటుపడాలని దళిత బంధు సాధన కమిటీ మంథని నియోజక వర్గం డివిజన్ అధ్యక్షులు ఉట్ల శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి పోనగంటి రాజనర్స్ డివిజన్ కోశాధికారి గద్దల శంకర్ డివిజన్ కార్యదర్శి కాదశి తిరుపతి లు రాష్ట్ర ప్రభుత్వాన్నికి విజ్ఞప్తి చేశారు.మంగళవారం మంథని పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో నిర్వహించినటువంటి పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం దళితులు సామజికంగా ఆర్థికంగా ఎదగాలనే సంకల్పంతో ఈ స్కీమును తీసుకురావడం జరిగిందని, స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు గడుస్తున్నా కూడా ఇంకా కూడా దళితుల కుటుంబాల్లో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న విధంగా మా కుటుంబాలు చిన్నభిన్నమవుతున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో దళితులు ఆర్థికంగా ఎదగాలనే ఆలోచన విధానంతో గత ప్రభుత్వం ఈ స్కీమును తీసుకురావడం జరిగిందన్నారు. దానిలో భాగంగానే ప్రతి నియోజకవర్గానికి 1100 చొప్పున లబ్ధిదారులను కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంపీడీవో పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో లబ్ధిదారుల సెలెక్ట్ అయిన వారిని ఇంటింటికి తిరిగి ఎంక్వయిరీ చేయడం జరిగిందని దానికి మేము అంత కూడా మా యొక్క కుల నివాస ధ్రువపత్రాలు బ్యాంకు జీరో అకౌంట్ తీసి వారికి ఇవ్వడం జరిగిందని, మమ్మల్ని ఎంపిక చేసి యూనిట్సు అర్హులుగా గుర్తించి మా పేర్లను అన్లైన్లో నమోదు చేసి కలెక్టర్ కి పంపించారని తెలిపారు. కలెక్టర్ నుండి సంబంధిత మంత్రికి పంపిస్తే మరల ఎస్సీ కార్పొరేషన్ ఈడి మా యొక్క జాబితాను సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపించారని దానిలో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా 437 కోట్ల బడ్జెట్ను 33 జిల్లాల కలెక్టర్లకు పంపించారని పేర్కొన్నారు. ఎలక్షన్ కోడ్ కారణంగా ఆగిపోయిన ఈ స్కీమును నిరంతరం కొనసాగించాలని రాష్ట్ర ప్రభుత్వా న్ని మంథని నియోజక వర్గం దళిత బంద్ సాధన కమిటీ పక్షాన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో దళిత బంధు సాధన కమిటీ ప్రచార కార్యదర్శి పుల్లూరు తిరుపతి, మంథని మండల ప్రధాన కార్యదర్శి రాజబాబు, గడిపల్లి శ్రీనివాస్, కమాన్పూర్ మండల ప్రధాన కార్యదర్శి దాసరి రామస్వామి, ఎరుకల శేఖర్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

కల్వకుంట్ల కుటుంబంమే బాగుపడ్డది.

మొదటిపేజీ తరువాయి...

కల్వకుంట్ల కుటుంబాన్ని హరీష్ రావు ను బొంద పెట్టేదాక నిద్రపోనని ప్రభుత్వం వచ్చి నెల రోజులు కాలేదని ఇప్పటికే ఓర్వలేక పోతున్నారని అసహనంతో ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని అన్నారు. రాజకీయాలలో గెలుపు ఓటములు సహజం అని గతంలో బై ఎలక్షన్ లో 17 వేళా ఓట్లు తక్కువ కేటీఆర్ ఆత్మ పరిశీలన చేసుకోవాలని సూచించారు. కేటీఆర్ మొన్న మల్కాజిగిరి కి వచ్చి మాట్లాడుతున్నాడని దమ్ములేదే సమయం చెప్పు తాను ఒక్కడినే ధిక్కరించిన వస్తానని నీతో ఎంతమంది నైనా తెచ్చుకోవాలని సవాల్ విసిరారు. నాకు ఎమ్మెల్యే పదవి కాదు నేను అంటే ప్రేమతో కార్యకర్తలు వచ్చారని అన్నారు. మొన్న నువ్వు వస్తే 600 మంది కూడా రాలేదని ఎద్దేవా చేశారు. మిమ్మల్ని బొంద పెట్టె వరకు మైనంపల్లి ఉంటాడని నిద్రపోడని హెచ్చరించారు. గత పదేళ్ల పాలనలోనువ్వు నీ బావ తప్ప ఎవ్వరైనా మాట్లనిచ్చారా అని ప్రశ్నించారు. మీది అడ్డర్స్ లేని కుటుంభం కాంగ్రెస్ పార్టీ ఊడితే కొట్టుకపోతారని హెచ్చరించారు. సిద్ధిపేట లో కాంగ్రెస్ కార్యకర్తల పై ఈగ వాలిన అర్ధ రాత్రి హరీష్ ఇంటిపై దాడి చేస్తానంటూ హెచ్చరించారు. బిఆర్ఎస్ లో మనుషులకు కనీసం విలువ లేదని అన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రి వున్నప్పుడు పైసలు అలవాటు చేసినాడు కానీ ఈ రోజు వచ్చిన వాళ్ళు అందరూ ఒక్క రూపాయి కూడా తీసుకోలేదని ప్రేమతో వచ్చారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ రేవంత్ మాత్రం నికసైన కార్యకర్తలు ను తయారు చేశాడని తమ క్యాబినెట్ చాలా భ్రమండమైనదిగా ఉందని అన్నారు. ఇప్పటివరకు హరీష్ రావు చేసింది ఏమి లేదని పేదలకు డబుల్ బెడ్ రూమ్ లు దళితులకు మూడెకరలు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. మీరు ఒక్కొక్క ఎమ్మెల్యే 200 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల దగ్గర డబ్బులు లేవు అయిన గెలిచిన వాళ్ళు నిజాయితీ చాటుకున్నారని తెలిపారు.

ండదోతున్నట్లు తెలుస్తోంది. అమధ్య నాగ్ వందో సినిమాని 'గాడ్ ఫాదర్' మూవీ డైరెక్టర్ మోహన్ రాజా డైరెక్ట్ చేస్తారని వార్తలు వినిపించాయి. కానీ తర్వాత అందులో వాస్తవం లేదని తెలిసింది. ఇక ఇప్పుడు నాగార్జున 100వ సినిమాని ఓ తమిళ యువ దర్శకుడు తెరకెక్కించబోతున్నట్లు తాజా సమాచారం అందుతోంది. తమిళంలో 'మూడర్ కూదం' అనే సినిమాతో దర్శకుడిగా అకట్టుకున్న నవీన్ అనే యంగ్ డైరెక్టర్ నాగ్ 100 వ సినిమాని డైరెక్ట్ చేయబోతున్నట్లు తెలుస్తోంది. నాగార్జున కోసం నవీన్ ఓ పవర్ ఫుల్ స్క్రిప్ట్ ని రెడీ చేశారట. ఇటీవలే కథా చర్చలు కూడా జరిగాయని, నాగార్జునకి కథ నచ్చడంతో గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని అంటున్నారు. అంతేకాదు. సుమారు 100 కోట్ల బడ్జెట్ తో పాన్ ఇండియా స్థాయిలో ఈ చిత్రాన్ని రూపొందించబోతున్నట్లు తెలిసింది.

కోలీవుడ్లో అగ్ర నిర్మాణ సంస్థల్లో ఒకటైన స్టూడియో గ్రీన్ బ్యానర్ పై జ్ఞానవేల్ రాజా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది.

త్వరలోనే ఈ ప్రాజెక్టుకు సంబంధించి అఫీషియల్ అనౌన్స్మెంట్ రానున్నట్లు సమాచారం. ఇక ప్రస్తుతం నాగార్జున శేఖర్ కమ్ముల దర్శకత్వంలో కోలీవుడ్ స్టార్ ధనుష్ తో కలిసి సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. అనే వర్మింగ్ టైటిల్ తో ప్రస్తుతం చిత్రీకరణ జరుపుకుంటున్న ఈ సినిమాలో నాగార్జున పవర్ ఫుల్ డాన్ గా కనిపించబోతున్నారు. ఏషియన్ సినిమాస్ నిర్మిస్తున్న ఈ చిత్ర షూటింగ్ శరవేగంగా సాగుతోంది. రీసెంట్ గానే తిరుపతి పరిసర ప్రాంతాల్లో షెడ్యూల్ కంప్లీట్ చేసుకున్న మూవీ టీం నెక్ట్ షెడ్యూల్ ని గోవాలో ప్లాన్ చేసింది.

తండేల్ ఓ వన్నెపోయిందా..

అక్కినేని హీరో యువసామ్రాట్ నాగ చైతన్య.. వైవిధ్యమైన చిత్రాలు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తున్నారు. ఇప్పటి వరకు దాదాపు అన్ని జానర్లు టచ్ చేసిన అయన.. ప్రస్తుతం తండేల్ మూవీ చేస్తున్నారు. ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన కొందరు మత్స్యకారుల నిజ జీవిత కథ ఆధారంగా తెరకెక్కుతున్న ఈ సినిమాలో నాగచైతన్య.. ఓ మత్స్యకారుడి పాత్రలో కనిపించనున్నారు. సక్సెస్ ఫుల్ డైరెక్టర్ చందూ మొండేటి, నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ క్రేజీ కాంబినేషన్ లో తండేల్ మూవీ ఈ మధ్యే సెట్స్ పైకి వెళ్లింది. అల్లు అరవింద్ సమర్పణలో బన్నీ వాసు నిర్మిస్తున్న ఈ సినిమా షూటింగ్ ఉడిపి సహా అనేక ప్రాంతాల్లో జరిగింది. ఎట్టకేలకు ఈ చిత్రానికి సంబంధించిన కీలకమైన లెంథీ షెడ్యూల్ కంప్లీట్ అయినట్లు మేకర్స్ తాజాగా ప్రకటించారు. సినిమాకు చెందిన కీలక సన్నివేశాలు పోర్టు సహా బ్యూటిఫుల్ విలేజ్ లో చిత్రీకరించినట్లు తెలిపారు. ఈ షెడ్యూల్ లో ప్రధాన తారాగణం పాల్గొన్నట్లు పేర్కొన్నారు. చిత్రానికి సంబంధించిన అప్డేట్స్ ఇకపై వరుసగా వస్తాయని చెప్పుకొచ్చారు. త్వరలో టీమ్ నుంచి వరుస అప్డేట్స్ తో ఫ్యాన్స్ కు మంచి ట్రీట్ ఇ ంటుందన్నమాట. ఈ మేరకు వర్కింగ్ స్టిల్స్ ను మేకర్స్ సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఈ చిత్రాన్ని చాలా రియలిస్టిక్ గా తీస్తున్నారు మేకర్స్. వర్కింగ్ స్టిల్స్ చూస్తే ఆ విషయం అర్థమవుతోంది. నాగ చైతన్య, సాయి పల్లవి చాలా నేచురల్ గా కనిపించారు. చైతూ.. ఫుల్ గా గడ్డంతో రగ్డ్ లుక్ లో కనిపిస్తుండగా.. సాయిపల్లవి అచ్చు పల్లెటూరి అమ్మాయిలా లంగా వోణీలో అకట్టుకుంటోంది. ప్రేక్షకులకు అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించడం కోసం బ్యూటిఫుల్ లొకేషన్స్ లో చిత్రాన్ని షూట్ చేస్తున్నారు మేకర్స్. ఇక ఈ సినిమాతో అద్భుతమైన లవ్ స్టోరీ చూడబోతున్నారని టీం ముందు నుంచి చెబుతోంది. షూట్ ప్రారంభించే ముందు ఇంటెన్స్ ప్రీ ప్రొడక్షన్ వర్క్ చేసింది. నాగ చైతన్య కూడా తన పాత్ర కోసం కంప్లీట్ మేకోవర్ అయ్యారు. అత్యున్నత సాంకేతిక నివుణులు ఈ చిత్రానికి పని చేస్తున్నారు. స్టోరీలో మ్యూజిక్ కు మంచి స్కోప్ ఉన్నందున రాక్ స్టార్ దేవి శ్రీ ప్రసాద్ తన సౌండ్ ట్రాక్ లు, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ తో ప్రేమ కథను అందంగా తీర్చిదిద్దుతున్నారు. మరి ఈ సినిమా ఎప్పుడు రిలీజ్ అవుతుందో చూడాలి.

మోత మోగిస్తున్న అంబాజీపేట బ్యాండు

ఈ మధ్య చిన్న సినిమాలు బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపిస్తున్న విషయం తెలిసిందే. ఇటీవలే హనుమాన్ మూవీ బాక్సాఫీస్ కలెక్షన్లతో రికార్డులు సృష్టించింది. తాజాగా మరో చిన్న చిత్రం మంచి వసూళ్లు రాబడుతోంది. యువ నటుడు సుహాస్ నటించిన అంబాజీపేట మ్యారేజి బ్యాండు పాజిటివ్ టాక్ తో దూసుకుపోతోంది. కంటెంట్ బాగున్న సినిమాకు విజయం తప్పకుండా దక్కుతుందని మరోసారి ఈ సినిమా ప్రూవ్ చేసింది. ఫిబ్రవరి 2వ తేదీన ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ చిత్రం.. ప్రీమియర్ షోస్ నుంచే పాజిటివ్ టాక్ అందుకుంది. మొదటి రోజు ప్రపంచవ్యాప్తంగా ఈ మూవీ రూ. 2.28 కోట్ల గ్రాస్ సాధించడంతో మేకర్స్ ఫుల్ ఖుషీ అయ్యారు. మంచి టాక్ రావడంతో రెండో రోజు కూడా భారీ వసూళ్ల రాబట్టింది ఈ సినిమా. రెండు రోజుల్లో ఈ మూవీకి వరల్డ్ వైడ్ గా 5.16 కోట్ల రూపాయల గ్రాస్ కలెక్షన్స్ వచ్చినట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. హార్డ్ హిట్టింగ్ బ్లాక్ బస్టర్ అంటూ స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేసింది. ఇక ఈ సినిమా ఊహించిన దానికంటే పెద్ద విజయం సాధించడంతో చిత్ర యూనిట్ సక్సెస్ టూర్ కూడా ప్లాన్ చేసింది. మరోవైపు, ఆదివారం.. ఈ సినిమా అన్ని సెంటర్లలో హౌస్ ఫుల్ అయినట్లు తెలుస్తోంది. దీంతో వసూళ్లు మరింత పెరిగే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. నేచురల్ స్టోరీ, ఎమోషన్, నటీనటుల యాక్టింగ్ ఇలా ఈ అంశాలన్నీ అంబాజీపేట మ్యారేజి బ్యాండును సూపర్ హిట్ చేశాయని సినీ పండితులు చెబుతున్నారు. కులాల మధ్య అంతరాలు, లవ్ స్టోరీ ప్రధాన అంశాలుగా తెరకెక్కిన ఈ చిత్రంలో సుహాస్ సరసన శివానీ నాగరం హీరోయిన్ గా నటించారు. గోపరాజు రమణ, శరణ్య ప్రదీప్, జగదీష్ ప్రతాప్ బండారి, సుర్యకాంత్, నితిన్ ప్రసన్న కీలకపాత్రల్లో కనిపించారు. మొదటి చిత్రాన్నే పరిణితితో తెరకెక్కించిన డైరెక్టర్ దుష్యంత్ పై ప్రశంసలు కురుస్తున్నాయి. ఈ మూవీకి శేఖర్ చంద్ర సంగీతం అందించారు.

ప్రభాస్ 'కల్కి'.. కిక్కిచ్చే క్లైమాక్స్

నాగ్ అశ్విన్ దర్శకత్వంలో యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ నటించిన లేటెస్ట్ మూవీ 'కల్కి 2898ంఆ'. సైన్స్ ఫిక్షన్ కథాంశంతో హాలీవుడ్ స్టాండర్డ్స్ లో ఈ సినిమాని తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమాలో విశ్వ నటుడు కమల్ హాసన్, బిగ్ బి అమితాబ్ బచ్చన్, దీపికా పదుకొనే, దిశా పటాని, దుల్కర్ సల్మాన్, విజయ్ దేవరకొండ లాంటి టాప్ స్టార్స్ నటిస్తున్న విషయం తెలిసిందే కదా. ఇక గత కొద్ది రోజులుగా యంగ్ టైగర్ ఎన్టీఆర్, నాచురల్ స్టార్ నాని సైతం ఈ సినిమాల్లో భాగం అవుతున్నట్లు వార్తలు వచ్చాయి. భారీ గ్రాఫిక్స్, ఎఆలీ తో హాలీవుడ్ సినిమాలను మించేలా ఈ చిత్రాన్ని నాగ్ అశ్విన్ తీర్చిదిద్దుతున్నారు. ఇండియన్ సిల్వర్ స్క్రీన్ పై ఇప్పటివరకు చూపించని ఓ సరికొత్త భవిష్యత్ ప్రపంచాన్ని ఈ సినిమాలో చూపించబోతున్నారు. ఇదిలా ఉంటే తాజాగా ఈ సినిమాకు సంబంధించి ఓ ఆసక్తికర విషయం బయటకు వచ్చింది. అదేంటంటే.. 'కల్కి' క్లైమాక్స్ ఇండియన్ సినిమా హిస్టరీలోనే మునుపెన్నడూ లేని విధంగా ఉండబోతుందట. ఈ సినిమా క్లైమాక్స్ లో బిగ్గెస్ట్ స్టార్స్ ఉంటారని తెలిసింది. అంటే సినిమాలో నటిస్తున్న స్టార్ కాస్ట్ తో క్లైమాక్స్ ఉంటుందట. వచ్చేవారం నుంచి మూవీ టీం క్లైమాక్స్ పార్ట్ షూటింగ్ ని ప్లాన్ చేసినట్లు చెబుతున్నారు. ఈ క్లైమాక్స్ షూటింగ్లో ప్రభాస్ తో పాటు కమలహాసన్, అమితాబచ్చన్, దీపికా పదుకొనే, దిశా పటాని, దుల్కర్ సల్మాన్, విజయ్ దేవరకొండ, నానితో పాటూ మరికొందరు అగ్ర నటీనటులు పాల్గొంటారట. దుల్కర్ సల్మాన్, విజయ్ దేవరకొండ, నాని లాంటి హీరోలకు ఈ సినిమాలో పవర్ ఫుల్ క్యామియోస్ ఉన్నట్లు తెలుస్తోంది. రెండు భాగాలుగా రాబోతున్న ఈ సినిమాలో కమలహాసన్ పాత్ర క్లైమాక్స్ లో రివీల్ అవుతుందట. ఆ తర్వాత పార్ట్-2 లో ప్రభాస్ - కమల్ హాసన్ మధ్య ఎపిక్ ఫైట్ ఉంటుందని టాక్ వినిపిస్తోంది. క్లైమాక్స్ షెడ్యూల్ హార్డయిన వెంటనే మూవీ టీం సినిమా నుంచి బ్యాక్ టు బ్యాక్ అప్డేట్స్ ఇవ్వనున్నట్లు సమాచారం. వైజయంతి మూవీస్ బ్యానర్ పై అశ్వినిదత్ చిత్రాన్ని సుమారు 550 కోట్ల భారీ బడ్జెట్ తో రూపొందుతున్న ఈ సినిమా మే 9 న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.

మెగా హీరో సినిమా ఆగిపోయిందా.. ఇదిగో క్లారిటీ!

సుప్రీమ్ హీరో, మెగా మేనల్లుడు సాయి ధరమ్ తేజ్ గత ఏడాది 'విరూపాక్ష' మూవీతో కెరియర్ లోనే బిగ్గెస్ట్ హిట్ అందుకున్న సంగతి తెలిసిందే. తేజు యాక్సిడెంట్ నుంచి కోలుకున్న తర్వాత రిలీజ్ అయిన ఈ సినిమా అడియన్స్ నుంచి భారీ రెస్పాన్స్ అందుకొని హీరోగా సాయి తేజ్ లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ఈ సినిమా తర్వాత మామ పవన్ కళ్యాణ్ తో కలిసి 'బ్రో' సినిమాలో నటించాడు. సముద్ర ఖని డైరెక్ట్ చేసిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో సక్సెస్ కాలేకపోయింది. కానీ సినిమాలో తేజు నటనకు మంచి మార్కులు పడ్డాయి. బ్రో మూవీ తర్వాత సంపత్ నందితో 'గాంజా శంకర్' అనే సినిమాని అనౌన్స్ చేశాడు తేజు. అమధ్య ఈ మూవీకి సంబంధించి చిన్న గ్లింప్స్ వీడియో కూడా రిలీజ్ అయింది. అందులో సాయి ధరమ్ తేజ్ మాస్ మోకోవర్ మెగా ఫ్యాన్స్ ని ఆకట్టుకుంది. సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై నాగవంశీ నిర్మించాల్సిన ఈ ప్రాజెక్టు ఇప్పుడు ఆగిపోయినట్లు ప్రచారం జరుగుతోంది. అందుకు కారణం సాయి ధరంతేజ్ అని టాక్ వినిపిస్తోంది. మ్యాటర్ ఏంటంటే.. 'గాంజా శంకర్' కోసం తేజు రెమ్యూనరేషన్ గా 15 కోట్లు డిమాండ్ చేయడంతో ఈ సినిమా ఆగిపోయింది అంటూ ఫిలిం సర్కిల్స్ లో ప్రచారం ఊపు అందుకుంది. అయితే ఇందులో ఎంతవరకు వాస్తవం లేదట. రెమ్యూనరేషన్ ఓకే అనుకున్న తర్వాతే సాయి ధరమ్ తేజ్ ఈ ప్రాజెక్టుకు సైన్ చేసాడని, ఆ తర్వాతే అఫీషియల్ గా అనౌన్స్ చేశారని తెలుస్తోంది. మరోవైపు ఈ ప్రాజెక్ట్ ఎట్టి పరిస్థితుల్లో ఆగదని, కాకపోతే సినిమా నుంచి హీరోయిన్గా పూజ హెగ్డే తప్పుకుందని సమాచారం. ఈ మూవీలో హీరోయిన్ ఎక్కువ సమయంలో జైలులో ఖైదీగా కనిపించాలట. అది కూడా వైట్ శారీలో దీ గ్లామర్ లో కనిపించాల్సి ఉంటుందట. ది గ్లామరస్

రోల్ చేసేందుకు ఇంట్రెస్ట్ చూపించని పూజ హెగ్డే ముందుగానేఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. దీనిపై కూడా ఇంకా అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. మొత్తంగా సాయి తేజ్ లేటెస్ట్ మూవీ 'గాంజా శంకర్' పై రకరకాల రూమర్స్ ఫిలింసర్కిల్స్ లో చక్కర్లు కొట్టడంతో ఫ్యాన్స్ నైతం ఏది నిజమో తెలియక కన్ఫ్యూజ్ అవుతున్నారు. మరి మూవీ టీం దీనిపై త్వరలోనే క్లారిటీ ఇస్తుందేమో చూడాలి.

బిజెపి, వైసిపి బంధం బయటపడింది

తెలంగాణ ప్రభుత్వం కూలిపోతుందన్న విజయసాయి
ఆయన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనమన్న మాణిగం

న్యూఢిల్లీ, : తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుందని వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఏపీ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్ మాణిక్యం ఠాగూర్ గట్టి కౌంటర్ ఇచ్చారు. సాయిరెడ్డి వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలని రాజ్యసభ చైర్మన్‌కు ఫిర్యాదు చేశానని తెలిపారు. ఈ సందర్భంగా మాణిక్యం ఠాగూర్ మాట్లాడుతూ... విజయసాయి 33 నిమిషాల ప్రసంగంలో 30 నిముషాలు కూడా కాంగ్రెస్ గురించే మాట్లాడారని అన్నారు. బీజేపీని పొగుడుతూ మాట్లాడటం వారి మధ్య ఉన్న బంధాన్ని తెలియజేస్తుందని తెలిపారు. వైసీపీ ప్రధాన శత్రువు కాంగ్రెస్ అని చెప్పారు. తాను ప్రత్యేక హోదా గురించి వైసీపీని ప్రశ్నిస్తే విజయసాయి కక్షపూరిత మాటలు చెబుతున్నారని మండిపడ్డారు. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నపుడు తెలంగాణ ఇస్తామని అప్పటి కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టినట్లు తెలిపారు. ఆ హామీ మేరకు కాంగ్రెస్ తెలంగాణ ఇచ్చిందని అన్నారు. తెలుగు రాష్ట్రాల విభజన సందర్భంగా ప్రత్యేక హోదా హామీని ప్రధాని మన్మోహన్ సింగ్ ఇచ్చారని గుర్తుచేశారు. కానీ ఆ తర్వాత వచ్చిన మోదీ ప్రభుత్వం ఆ హామీని నెరవేర్చక పోయినా కాంగ్రెస్ తప్పు చేసిందంటూ విజయసాయిరెడ్డి తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. టీజేపీకు పూర్తి మెజార్టీ ఉంది కాబట్టే అదగలేకపోతున్నామని విజయసాయి అనలేదా అని ప్రశ్నించారు. ఏపీలో 25 ఎంపీ సీట్లు ఇస్తే ప్రత్యేక హోదా తెస్తామని సీఎం జగన్ గతంలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడిన వీడియోను మాణిక్యం ఠాగూర్ చూపించారు. మోదీ ప్రభుత్వానికి జగన్ సరెండర్ అయ్యారని ఆరోపించారు. జమ్మూకాశ్మీర్ విభజన, సీఏఏ, 2021లో చేసిన కొన్ని బిల్లులు, 2022 పార్లమెంట్ సమావేశాలకు టీడీపీ, వైసీపీ నేతలు హాజరయ్యారని చెప్పారు.

కృష్ణా ప్రాజెక్టుల కోసం మరో ఉద్యమం

రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న తెలంగాణ వ్యతిరేక వైఖరిని ఖండిస్తూ కేంద్రం నుంచి తెలంగాణ సాగునీటి హక్కులను కాపాడునేందుకు.. ఈనెల 13న నల్గొండలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రకటించారు. కృష్ణా నదీ జలాలపై తెలంగాణ హక్కులను కాపాడుకోవడం కోసం ఎంతకైనా పోరాడుతామని స్పష్టం చేశారు. నాడు ఉద్యమం నడిపించి తెలంగాణను సాధించి తెలంగాణ హక్కులను కాపాడుకున్న స్ఫూర్తితోనే.. నేడు మరో ప్రజా ఉద్యమాన్ని నిర్మించి హక్కులు భంగం వాటిల్లకుండా చూసుకునే బాధ్యత బీఆర్ఎస్ కార్యకర్తలది.. తెలంగాణ ఉద్యమ కారులదేనని కేసీఆర్ స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న అనాలోచిత వైఖరి కృష్ణా బేసిన్‌లోని దక్షిణ తెలంగాణ రైతాంగ సాగునీటి హక్కులపై గొడ్డలి పెట్టులా మారిందని కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. కేఆర్ఎంబికి సాగర్ శ్రీశైలం సహా కృష్ణా నదిమీద ప్రాజెక్టులను అప్పజెప్పి కేంద్రం చేతికి మన జుట్టు అందించిందని కాంగ్రెస్ ప్రభుత్వ తెలంగాణ వ్యవసాయ రైతాంగ వ్యతిరేక నిర్ణయాలను తీవ్రంగా ఖండిస్తూన్నామని.. ప్రజా క్షేత్రంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రమాదకర ధోరణిని ఎండగడుతామని బీఆర్ఎస్ అధినేత ప్రకటించారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆధ్వర్యంలో కృష్ణా బేసిన్ పరిధిలోని పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ ప్రముఖులతో ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కృష్ణా నదిపై ప్రాజెక్టులను రాష్ట్ర ప్రభుత్వం కేఆర్ఎంబి కి అప్పగించడం వల్ల రాష్ట్ర రైతాంగానికి తలెత్తే నష్టాలు పర్యవసానాలు పై చర్చ నిర్వహించారు. కృష్ణా ప్రాజెక్టులు నదీ జలాలపై రాష్ట్ర హక్కులను కాపాడుకునేందుకు.. రాష్ట్ర ప్రభుత్వ రైతాంగ వ్యతిరేఖ వైఖరిపై చేపట్టవలసిన తదుపరి కార్యాచరణపై కేసీఆర్ నేతలందరికీ దిశానిర్దేశం చేసారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ సాగునీరు తాగునీటి హక్కులకోసం పోరాడడమే కాకుండా.. 'మా నీళ్లు మాకే' అనే ప్రజా నినాదాన్ని స్వయంపాలన ప్రారంభమైన అనతికాలంలోనే నిజం చేసి చూయించిన ఘనత బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. కేఆర్ఎంబి పేరుతో కృష్ణా నదీ ప్రాజెక్టులపై తెలంగాణ కున్న హక్కులను కైవసం చేసుకునేందుకు కేంద్రం వేసే ఎత్తుగడలను ఎప్పటికప్పుడు తిప్పికొడుతూ కేంద్రం వత్తిళ్ళను తట్టుకుంటూ పదేండ్లపాటు బిఆర్ఎస్ ప్రభుత్వం తీవ్రంగా కృషి చేసి కాపాడిందన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వ అవగాహన రాహిత్యంతో సంతకాలు చేసి తీసుకున్న నిర్ణయం వల్ల భవిష్యత్తులో ప్రాజెక్టుల కట్టలమీదికి కూడా పోలేని పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేసారు. దీన్ని ప్రజా మద్దతుతో తిప్పికొడుతామన్నారు. తద్వారా హైదరాబాద్ రంగారెడ్డి, నల్గొండ, ఖమ్మం, మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లాల ప్రజలకు సాగునీరు తాగునీరు అందక తిరిగి కరువుకోరల్లో చిక్కుకునే ప్రమాదం పొంచివున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రమాదకర మూర్ఖపు వైఖరిని తిప్పికొట్టి కృష్ణా జలాలపై ప్రాజెక్టులపై తెలంగాణకు రావలసిన వాటాను హక్కులను నూటికి నూరుశాతం కాపాడేందుకు ఎందాకనైనా పోరాడాల్సిందేనని కేసీఆర్ అధ్యక్షతన జరిగిన బిఆర్ఎస్ పార్టీ ఉన్నత స్థాయి సమావేశం తీర్మానించింది. ఈ క్రమంలో కృష్ణా ప్రాజెక్టుల కోసం పోరాటం చేయాలని మాజీ సీఎం కేసీఆర్ నిర్ణయించారు. ఈ నెల 13న నల్గండలో భారీ బహిరంగ సభ నిర్వహించి, ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలివి లేదని విమర్శించారు. బీఆర్ఎస్ కు పోరాటం కొత్తకాదని, రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమని పార్టీ నేతలతో జరిగిన సమావేశంలో కేసీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించడాన్ని బీఆర్ఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్న విషయం తెలిసిందే. ప్రాజెక్టులను కేంద్రం ఆధీనంలోకి వెళ్లేలా చేస్తున్నారంటూ గులాబీ నేతలు మండిపడుతున్నారు. తాజాగా బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సైతం ఈ అంశానికి సంబంధించి కాంగ్రెస్ సర్కార్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేసీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. కేంద్రం ఎంత ఒత్తిడి తెచ్చిన 10 ఏళ్లలో ఏనాడూ తెలంగాణ ప్రాజెక్టులు అప్పగించలేదని అన్నారు. ప్రాజెక్ట్‌లు మాకు అప్పగించాలని లేదంటే మేమే నోటిపై చేస్తామని కేంద్ర జలశక్తి మంత్రి గజేంద్ర సింగ్ శకావత్ నన్ను బెదిరించారు. కావాలంటే తెలంగాణలో రాష్ట్రపతి పాలన పెట్టుకో... నా ప్రభుత్వాన్ని రద్దు చేస్తా... తెలంగాణకు అన్యాయం చేస్తా అంటే అస్సలే ఊరుకోను.. ప్రాజెక్టులు అప్పగించే ప్రసక్తే లేదని అనాడే చెప్పిన. నన్ను వ్యక్తిగతంగా, బీఆర్ఎస్ పార్టీని కొత్త సీఎం ఇష్టం వచ్చినట్లు తిడుతున్నారు. నన్ను ...నా పార్టీని టచ్ చేయడం నీతో కాదు... నీ కంటే హేమాహేమీలనే ఎదుర్కొన్న చరిత్ర మాకున్నది.. రాష్ట్రాన్ని పదేళ్లు పదిలంగా కాపాడుకున్నం... దాన్ని పరాయి వాళ్ల పాలు చేస్తున్నారు. తెలంగాణ కోసం కేసీఆర్ ఏనాడూ వెనక్కు పోదు... ఉడుత బెదిరింపులకు భయపడను... ముందు ముందు

మొదటిపేజీ తరువాయి...

ఏందో చూద్దాం... తెలంగాణ ప్రయోజనాల కోసం ఏం చేయాలో నాకు బాగా తెలుసు అంటూ కేసీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు.ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డికి ప్రాజెక్టుల మీద అవగాహన లేదని కేసీఆర్ సమావేశంలో అన్నారు. ప్రాజెక్టులు కేఆర్ఎంబీకి అప్పగిస్తే జరిగే నష్టం కూడా వాళ్లకు తెలియదన్నారు. రైతులకు నష్టం చేసేలా కృష్ణా ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని ఖండిస్తున్నాం. కృష్ణా నదీ జలాలపై తెలంగాణ హక్కులను కాపాడుకోవడం కోసం ఎంతవరకైనా పోరాడుతాం. మరో ప్రజా ఉద్యమాన్ని నిర్మించి హక్కులకు భంగం వాటిల్లకుండా చూసుకునే బాధ్యత తెలంగాణ ఉద్యమ కారులదే. ప్రభుత్వం అనాలోచిత వైఖరి కృష్ణా బేసిన్‌లోని దక్షిణ తెలంగాణ రైతాంగ సాగునీటి హక్కులకు గొడ్డలి పెట్టులా మారింది. కేఆర్ఎంబీకి సాగర్, శ్రీశైలం సహా కృష్ణా నదిమీద ప్రాజెక్టులను అప్పజెప్పి కేంద్రం చేతికి మన జుట్టు అందించింది. ప్రాజెక్టులపై కేంద్రం పెత్తనం వస్తే మనం అడుక్కోవల్సి వస్తుంది. మన ప్రభుత్వం ఉండగా ప్రాజెక్టుల అప్పగింతకు ఒప్పుకోలేదు. ఇప్పుడు అవగాహన లేక ప్రాజెక్టులను అప్పగించడానికి ఒప్పుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ తెలంగాణ వ్యవసాయ రైతాంగ వ్యతిరేఖ నిర్ణయాలను తీవ్రంగా ఖండిస్తూన్నాం. ప్రజా క్షేత్రంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రమాదకర ధోరణిని ఎండగడుతాం. కాంగ్రెస్ తీరుతో జరిగే నష్టాన్ని ప్రజలకు చెప్పాలి. కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలివి లేదు. ఈ నెల 13న నల్గొండలో భారీ నిరసన సభ నిర్వహించబోతున్నాం.. ఉద్యమాన్ని ఉధృతం చేద్దాం. దానికి పెద్ద సంఖ్యలో తరలి రావాలి.. సభను సక్సస్ చేయాలి' అని ముఖ్యనేతలకు కేసీఆర్ వివరిస్తూ సంచలన ప్రకటన చేశారు. మొత్తానికి చూస్తే.. కేసీఆర్ మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టబోతున్నారు. ఇన్నాళ్లు సైలెంట్‌గా ఉన్న గులాబీ బాస్ ఇప్పుడు జోరు పెంచారని గులాబీ శ్రేణులు చెప్పుకుంటున్నాయి. 'సారు రంగంలోకి దిగారు.. ఇక కాస్కోండి' అంటూ సోషల్ మీడియా వేదికగా బీఆర్ఎస్ కార్యకర్తలు, కేసీఆర్ వీరాభిమానులు పెద్ద ఎత్తున పోస్టులు పెడుతున్నారు. తెలంగాణలో అధికార కాంగ్రెస్.. ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయ్. నీటి పంపకాల దగ్గర మొదలైన వివాదం.. వ్యక్తిగత విమర్శల దాకా వెళ్లింది. ఆఖరికి బూతులు తిట్టుకోవడం.. ఒకరిపై ఒకరు చెప్పులు చూపించుకుంటున్న పరిస్థితి. మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను విమర్శిస్తూ సీఎం రేవంత్ రెడ్డి ఓ పదం వాడటంతో.. బీఆర్ఎస్ నేతలు మీడియా ముందుకొచ్చి చెలరేగిపోయారు. దీంతో వివాదం ఇంకాస్త ముదిరిపోయింది. సరిగ్గా ఇదే సమయంలో కేసీఆర్.. అసెంబ్లీ ఎన్నికల తర్వాత తొలిసారి తెలంగాణ భవన్‌కు విచ్చేశారు. ఈ సందర్భంగా పార్టీ ముఖ్యనేతలతో సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా.. అసెంబ్లీ ఫలితాల తర్వాత జరిగిన పరిణామాలు, రేవంత్ వ్యాఖ్యలపై.. భవిష్యత్ కార్యాచరణ గురించి ఇలా అన్ని విషయాలపై ప్రస్తావించారు. సుమారు రెండున్నర గంటలపాటు సాగిన ఈ సమావేశం ముగిసింది.

మానకొండూరులో ఎలుగుబంటి హల్‌చల్..

చెట్టుపైకి ఎక్కి కూర్చుకున్న భల్లూకం

మానకొండూరు యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 06: కరీంనగర్ జిల్లా మానకొండూరు ఎలుగుబంటి హల్‌చల్ చేసింది. మంగవారం ఉదయం 4 గంటలకు మానకొండూరు మండల కేంద్రంలోని చెరువు కట్టపై సంచరించిన భల్లూకం.. హనుమాన్ ఆలయం సమీపంలో ఉన్న ఓ ఇంట్లోకి వెళ్లేందుకు ప్రయత్నించింది. గమనించిన వీధి శునకాలు వెంటపడటంతో అది అక్కడి నుంచి పారిపోయింది. కరీంనగర్-వరంగల్ జాతీయ రహదారిపైకి చేరుకున్న ఎలుగుబంటి.. వాహనాలు చూసి భయపడి సమీపంలో ఉన్న చెట్టుపైకి ఎక్కి కూర్చున్నది. దానిని చూసి భయాందోళనలకు గురైన స్థానికులు అటవీ అధికారులకు సమాచారం అందించారు. దీంతో ఘటనా స్థలానికి చేరుకున్న సిబ్బంది ఎలుగుబంటిని పట్టుకునేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

ప్రజా తీర్పును గౌరవిస్తాం..

ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలి..

హుస్నాబాద్ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 06: చిగురుమామిడి మండల కేంద్రంలో మంగళవారం జరిగిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ మాట్లాడుతూ ప్రధానంగా రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ బీజేపీలు చేసే తప్పుడు ప్రచారాలను దీటుగా తిప్పి కొట్టి వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాల్సిన ప్రాధాన్యతను బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు వివరించారు. అలాగే కార్యకర్తల కష్ట సుఖాల్లో తోడు ఉంటానని అదైర్యపడవద్దని ఐరోసానిచ్చారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బోయినపల్లి వినోద్ కుమార్ కు హుస్నాబాద్ నియోజకవర్గం నుండి అత్యధిక మెజారిటీ ఇవ్వాలని సూచించారు. హుస్నాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలుపొంది మంత్రి గా ఉన్న పొన్నం ప్రభాకర్ స్థానిక డిపోకు మరిన్ని బస్సులు కొనుగోలు చేసి మహిళలకు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించాలని సూచిస్తు ఆరు గ్యారంటీలను కచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే హామీల అమలు సాధ్యం అవుతుందని మళ్లీ మాట మార్చడం సరైనది కాదని హామీలను ఎగనామం పెట్టే ప్రయత్నం అన్నది అందరికీ తెలుసు. ఒకవేళ మీరుహామీలు అమలు చేయని పక్షంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు రాజీనామా చేయాలని అన్నారు. అంతే కాకుండా సిఏం రేవంత్ రెడ్డీ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ మీద వ్యక్తిగత దూషణలు అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలనీ గౌరవప్రదంగా ఉండాలని హితవు పలికారు ప్రజా తీర్పుని గౌరవిస్తాం. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లోక్‌సత్తపార్టి బహిరంగ లేఖ

ప్రతీ పది వేల జనాభాకు డాక్టర్ చొప్పున నియమించాలి
విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి
రాష్ట్రంలో కనీసం 200 నుండి 250 సకల హంగులతో చిన్న పట్టణాలను నిర్మించాలి
బడ్జెట్ లోనే స్థానిక ప్రభుత్వాలకు న్యాయమైన వాటా నిధులను కేటాయించాలి

హైదరాబాద్ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 06: రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలపై ముఖ్యంగా 23 అంశాల్లో ఈ 2024-25 బడ్జెట్లో తగు విధంగా నిధులు కేటాయించాలని రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఇచ్చిన హామీలను నేరవెర్చే క్రమంలో దీర్ఘ కాలిక ప్రజా ప్రయోజనాలను విస్మరించరాదని లోక్ సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాసు విజ్ఞప్తి చేశారు. ఈ ఆర్థిక సంవత్సరం 2024-25 గాను బడ్జెట్ ప్రవేశ పెట్ట నున్నందున రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే వివిధ కార్యక్రమాలపై 23 అంశాలలో శాశ్వత పరిష్కారం కోరుతూ ఈ - మెయిల్ ద్వారా వినతి పంపించిన అనంతరం హైద్రాబాద్ లోని కార్యాలయంలో విడుదల చేసిన పత్రికా ప్రకటనలో వివరించారు. ముఖ్యంగా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి ప్రతీ పది వేల జనాభాకు ఒక డాక్టర్ చొప్పున ఫ్యామిలీ డాక్టర్ వ్యవస్థ, పోలీసు వ్యవస్థను ఆదునీకరించాలి రాష్ట్రంలో కనీసం 200 - 250 అన్ని సౌకర్యాలతో చిన్న పట్టణాలను నిర్మించాలి, స్థానిక ప్రభుత్వాలకు 73,74 రాజ్యాంగ సవరణల ద్వారా సంక్రమించిన అధికారాలను, విధులను, నిధులను, సిబ్బందిని వెంటనే దాఖలు పరచాలి, ఈ బడ్జెట్ లోనే స్థానిక ప్రభుత్వాలకు న్యాయమైన వాటా నిధులను కేటాయించాలి, వ్యవసాయ మార్కెట్లను రైతులకే అప్పగించాలి, ప్రతిఏటా ఉద్యోగ నియామకాల కేలెండరును విడుదల చేయాలి, ప్రభుత్వకార్యాలయాల్లో అవినీతి అక్రమాలకు తావులేకుండా పౌర సేవలు మెరుగు పడేలా సిటిజన్ ఛార్టర్లకు చట్టబద్ధత కల్పించాలి, భూనిర్వాసితుల సంక్షేమానికి వెయ్యి కోట్ల నిధులతో సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి, భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ డివిజనల్ స్థాయిలో సివిల్ కోర్టు అధికారాలతో రెవెన్యూ కోర్టులను, ఏర్పాటు చేయాలి, కుల వృత్తులను కుటీర పరిశ్రమగా గుర్తంచి రాయితితో కూడిన రుణాలు అందజేసి ప్రోత్సహించాలి, ప్రతీ నియోజకవర్గం మహిళా పోలీసు స్టేషన్లను ఏర్పాటు చేసి 100 రోజుల్లో కుటుంబ వివాదాలు పరిష్కరించాలి అని ఈమెయిల్ ద్వారా పంపించిన లేఖలో కోరారు. ఉప ముఖ్యమంత్రి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఇతర మంత్రులకు అధికారులకు పంపించినట్లు ఆయన తెలిపారు. ఇంకా ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు నందిపేట రవీందర్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస వర్మ కార్యదర్శులు సరోజాదేవి రంగా చారి నాగభూషణం కృష్ణమూర్తి వంశీ ప్రసాద్ చిన్న కేశవ ప్రబుదాసు జీవన లత భవాని తదితరులు పాల్గొన్నారు.

రాజ్యసభ కోసం వైసిపి వ్యూహం

తెరపైకి మేడా రఘునాథరెడ్డి పేరు

అమరావతి యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 06: రాజ్యసభ ఎన్నికలు రాష్ట్రంలో వేడి పుట్టిస్తున్నాయి. సాధారణంగా ఏకగ్రీవంగా జరిగే ఈ ఎన్నికల్లో ఈసారి పోటీ తప్పదన్న సంకేతాలు వెలువడుతున్నాయి. వైసీపీలో అంతర్గత సంక్షోభాన్ని ఆసరా చేసుకుని ఒక సీటు కైవసం చేసుకోడానికి టీడీపీ పావులు కదుపుతోంది. తమ ఎమ్మెల్యేలు చేజారకుండా చూసుకోడానికి అధికారపక్షం తిప్పలు పడుతోంది. ఈసారి రాష్ట్రం నుంచి ముగ్గురు రాజ్యసభ ఎంపీలు రిటైర్ అయ్యారు. వారి స్థానాలకు ఎన్నికల నిర్వహణకు కొద్ది రోజుల క్రితం షెడ్యూల్ వెలువడింది. అయితే ముందు అనుకున్నట్లు కాకుండా రాజ్యసభ అభ్యర్థులను వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి మార్చివేశారని ప్రచారం సాగుతోంది. గతంలో లీక్‌లు ఇచ్చిన ముగ్గురిలో ఒక అభ్యర్థిని మార్చేశారని అంటున్నారు. ఎమ్మెల్యే అరని శ్రీనివాసులు స్థానంలో కడపకు చెందిన మేడా రఘునాథరెడ్డి పేరు జగన్ పరిశీలిస్తున్నట్టు సమాచారం. మొత్తం మూడు సీట్లలో పోటీ చేయాలని వైసీపీ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ముగ్గురి పేర్లు ప్రకటిస్తారని సమాచారం. వైవీ సుబ్బారెడ్డి, గొల్ల బాబురావు, మేడ రఘునాథరెడ్డి పేర్లు ఖరారు అవుతాయని సమాచారం. ఈ నెల 8న అసెంబ్లీ సమావేశాలు చివరి రోజు కావడంతో ఎమ్మెల్యేలతో మాక్ పోలింగ్ నిర్వహించాలని వైసీపీ నిర్ణయం తీసుకుంది.

సిఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి

కొండపాక యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 06: కొండపాక మండల పరిధిలోని దుద్దెడ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బారాస కొండపాక మండల అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పట్ల అవమానంకరంగా అసభ్య పదజాలంతో దూషిస్తూ రండ అంటూ ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు. ఈ మాటలని వెంటనే వెనక్కి తీసుకుని కేసీఆర్ కు రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని లేని పక్షం లో ఊరుకునే ప్రసక్తే లేదన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అహర్నిశలు కృషిచేసి సబ్బండ వర్గాలను ఏకం చేసి ప్రాణాన్నీ సైతం ఫణంగా పెట్టి తెలంగాణ వచ్చుడో కెసిఆర్ సచ్చుడో అని నినాదంతో అమరనా నిరాహార దీక్ష చేసి తెలంగాణ సాధించిన పోరాట యోధుని పట్ల ఒక రండ అనే పదం తో కించపరిన పద్ధతి బాగోలేదన్నారు.ఎన్నికల్లో గెలవడానికి ప్రజలను మభ్యపెట్టి అనేక రకాల హామీలు ఇచ్చినటువంటి కాంగ్రెస్ పార్టీ హామీలను నెరవేర్చడం చేతకాక ప్రజల దృష్టి మరల్చెందుకే కాంగ్రెస్ పార్టీ ప్రయత్నం లో భాగంగానే కేసీఆర్ పై అవాకులు చేవాకులు పేలుతున్నాడన్నారు. నోటికొచ్చినట్లు కేసిఆర్ పై దుర్భాషలాడితే తెలంగాణ సమాజం చూస్తూ ఊరుకోదని రానున్న రోజుల్లో రేవంత్ ని కాంగ్రెస్ పార్టీని ప్రజలు గ్రామాల పొలిమేరలు దాటి దాకా తరిమికొడతారని అన్నారు.

7న నర్సింగ్ విదేశీ ఉద్యోగ నియామకాలపై అవగాహన జిల్లా ఉపాధి అధికారి తిరుపతిరావు

పెద్దపల్లి యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 06: జర్మనీలో నర్సింగ్ విదేశీ ఉద్యోగ నియామకాలను సులభతరం చేయడానికి టామ్ కాం ద్వారా ఈ నెల 7న ఉదయం 10-30 గంటలకు హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి తిరుపతి రావు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం, కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాల శాఖ ద్వారా రిజిస్టర్డ్ రిక్రూట్‌మెంట్ ఏజెన్సీ తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ ద్వారా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. 22 నుండి 35 ఏళ్ల వయస్సు ఉన్న బి.ఎస్సీ అర్హత గల నర్సింగ్ గ్రాడ్యుయేట్లు, జి.ఎన్.ఎం. డిప్లొమా హోల్డర్లు జర్మన్ భాషా తరగతులలో చేరడానికి అవగాహన కార్యక్రమంతో పాటు ఎంపిక ప్రక్రియకు హాజరు కావచ్చునని, ఎలాంటి ముందస్తు పని అనుభవం లేని ఫ్రెషర్లు కూడా దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. జర్మన్ భాషపై నివాస శిక్షణ, జర్మనీలో పని చేయడానికి అవసరమైన అదనపు వృత్తిపరమైన నైపుణ్యాలు టామ్ కాం ద్వారా ఎంపిక చేయబడిన అభ్యర్థులకు హైదరాబాద్‌లో అందించబడతాయని, విజయవంతంగా స్థానం పొందిన అభ్యర్థులకు నెలవారీ 1.9 నుండి 2.5 లక్షల వరకు ఇతర అలవెన్సులు, కుటుంబ వీసాలు అందించనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల నర్సింగ్ అభ్యర్థులు సెల్ నంబర్ 9908830438 నందు సంప్రదించాలని, లేదా టామ్ కాం యాప్‌తో నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాల కోసం వెబ్ సైట్ ను సందర్శించాలని ఆయన తెలిపారు.

EDITOR, PRINTED, PUBLISHED AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, PRINTED AT MEGHA PRINTERS, H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, YAADHARTHAVAADHI@GMAIL.COM TELTEL/02022, RNI/2023/85376 # 11-52, INDIRA NAGAR PRASHANTH NAGAR, SIDDIPET-502103, PUBLISHED FROM: H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, TELANGANA STATE. CELL:8500765666, 9491330519.